జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 111 | హైదరాబాద్, జులై 05 బుధవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

## వేడుకలలో పాల్గొన్న రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, గవర్నర్ తమిళిసై, కేసీఆర్, కిషన్ రెడ్డి




హైదరాబాద్: ప్రజలమీద పీడన, దోపిడీ విపరీతంగా పెరిగిపోయిన పరిస్థితుల్లో దైవాంశ సంభూతులు పుడతారని "సంభవామి యుగే యుగే " అని గీతాచార్యుడు చెప్పిన మాటలు, 26 ఏండ్ల అతిపిన్న వయస్సులోనే రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి అమరుడైన అల్లూరి సీతారామ రాజు జీవితానికి నిజంగా వర్తిస్తాయని సీఎం కేసీఆర్ అన్నారు. స్వేచ్ఛావాయువులు పీల్చుతూ స్వయం పాలన కోసం సాగిన స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి గొప్ప స్ఫూర్తిని రగిలించారని అన్నారు. అల్లూరి స్ఫూర్తిని తెలిపే గీతాలను వింటూ తాను తెలంగాణ ఉద్యమ సందర్భంలో ఎంతో స్ఫూర్తిని పొందానని అన్నారు. దేశ స్వాతంత్ర్యోద్యమంలో పోరాడి అసువులు బాసిన భగత్ సింగ్ వంటి గొప్ప వీరుల సరసన తెలుగునేల మీదనుంచి అల్లూరి పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని కేసీఆర్ స్పష్టం చేశారు. అల్లూరి సీతారామరాజు 125 జయంతి ఉత్సవాల నిర్వాహకులయిన క్షత్రియ సేవా సమితి ప్రతినిధులను కేసీఆర్ వేడుకల ముగింపు సందర్భంగా అభినందించారు. గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియంలో అల్లూరి సీతారామ రాజు 125వ జయంతి ఉత్సవాల ముగింపు కార్యక్రమం మంగళవారం జరిగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ వేడుకల్లో సీఎం కేసీఆర్ గౌరవ అతిథిగా అటెండ్? అయ్యారు. ముగింపు వేడుకల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతికి మంగళవారం ఉదయం హకీం పేటలో కేసీఆర్ స్వాగతం పలికారు. సాయంత్రం గచ్చిబౌలీ స్టేడియంలో జరిగిన కార్యక్రమానికి రాష్ట్రపతిని తో పాటుగా హాజరయ్యారు. రాష్ట్రపతి వెంట గవర్నర్ తమిళసై, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తోడురాగా రాష్ట్రపతితో కలిసి వేదిక వద్దకు సీఎం కేసీఆర్ చేరుకున్నారు. క్షత్రియ సేవా సమితి' ఆధ్వర్యంలో నిర్వహించిన ముగింపు వేడుకల కార్యక్రమం ఆద్యంతంగా సాగింది. సమావేశం సాగినంత సేపు అల్లూరి వీర గాథను స్ఫురింపచేసే కార్యక్రమాలు డాక్యుమెంటరీలు సభికుల్లో దేశభక్తి భావాన్ని రగిలించాయి. తొలుత వేదికకు చేరుకుంటున్న సీఎం కేసీఆర్ కు సభికులు హర్షధ్వానాలతో, చప్పట్లతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమ నిర్వాహకులు సీఎం కేసీఆర్ని సాదరంగా స్వాగతించారు.

రాష్ట్ర గవర్నర్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సహా అతిథులంతా రాష్ట్రపతి రాకకుముందే వేదికపైకి చేరుకున్నారు. అక్కడే ఏర్పాటు చేసిన అల్లూరి చరిత్రను తెలిపే ఫొటో ఎగ్జిబిషన్ ను పరిశీలించిన అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వేదిక మీదికి చేరుకున్నారు. వారి రాకసందర్భంగా స్వాగతం పలుకుతూ హాలంతా చప్పట్లతో మారుమోగింది. అనంతరం ఇతర ముఖ్య అథితులతో పాటు సీఎం కేసీఆర్ జాతీయ గీతాలాపన, జ్యోతి ప్రజల్వన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# తెలంగాణ బీజేపీ చీఫ్‌గా కిషన్ రెడ్డి



న్యూఢిల్లీ: ఎంపీ బండి సంజయ్‌కు బ్రేక్ వేసింది ఆ పార్టీ అధిష్టానం. ఆయనపై కొన్నాళ్లుగా వినిపిస్తున్న విమర్శలు నిజం అయ్యాయి. దీంతో బండిపై బీజేపీ వేటు వేసింది. తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి నుంచి సంజయ్‌ను తొలగించింది. కొత్తగా ఆ అధ్యక్ష బాధ్యతలను కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డికి అప్పగించారు. ఇటీవల బండి సంజయ్‌కు వ్యతిరేకంగా ఈటెల వర్గం ఫిర్యాదులు చేసిన విషయం తెలిసిందే. గడిచిన కొన్ని రోజుల నుంచి బండికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారు. బండి అడ్డగోలుగా సంపాదిస్తున్నట్లు ఆ పార్టీకి చెందిన మరో ఎమ్మెల్యే రఘునందన్ రావు కూడా ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బండి సంజయ్ పై బీజేపీ వేటు వేసినట్లు తెలుస్తోంది.ఇక ఇతర రాష్ట్రాలకు కూడా బీజేపీ అధ్యక్షుల్ని మార్చింది. ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలిగా డీ.పురంధేశ్వరిని నియమించారు. జార?ండ్ బీజేపీ అధ్యక్ష బాధ్యతలు సీఎం బాబూలాల్ మరాండీకి దక్కాయి. ఇక పంజాబ్ అధ్యక్షుడిగా సునిల్ జక్కర్‌ను నియమించారు. రాజస్థాన్ బీజేపీ చీఫ్‌గా కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను నియమించారు.బీజేపీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌ను .. తెలంగాణ బీజేపీ ఎన్నికల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్‌గా నియమించారు. ఏపీ మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డిని .. జాతీయ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా నియమించారు. రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర ఇంచార్జీలతో ఏడవ తేదీన బీజేపీ అధిష్టానం భేటీ నిర్వహిస్తోంది. రేపు ఉదయం 10.30 నిమిషాలకు కేంద్ర క్యాబినెట్ సమావేశం జరగనున్నట్లు బీజేపీ వర్గాల ద్వారా తెలుస్తోంది.

## బండి భావోద్వేగం..

### అనుకున్నవన్నీ జరగవంటూ వైరాగ్యం



కరీంనగర్ : తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవికి అధికారికంగా వీడ్కోలు పలుకుతున్నానని , మన జీవితంలోని కొన్ని అధ్యాయాలు ముగింపు దశకు రాకముందే ముగిసిపోతుంటాయి అని బండి సంజయ్ అన్నారు. తెలంగాణ బీజేపీ చీఫ్ పదవి నుంచి బండి సంజయ్ ను తప్పించిన బీజేపీ అధిష్ఠానం, ఆయన స్థానంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి బాధ్యతలు అప్పగించిన తర్వాత ఆయన భావోద్వేంతో ఒక ప్రకటన విడుదల చేశారు.. (మిగతా 7లో..)

## కిషన్ తో కలసి పని చేస్తా..

### కెసిఆర్ ని ఇంటికి సాగనంపుతా: ఈటల రాజేందర్




హైదరాబాద్ : బీజేపీ జాతీయ నాయకత్వం తనకు అప్పగించిన నూతన బాధ్యతలను సంపూర్ణంగా, చిత్తశుద్ధితో నిర్వహిస్తానని తెలంగాణ బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటెల తెలిపారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన అధిష్ఠానానికి కృతజ్ఞతలు చెప్పారు. బీజేపీ వ్యవస్థాగత మార్పుల్లో భాగంగా తెలంగాణ బీజేపీలోనూ నూతన నియామకాలు జరిగాయి. (మిగతా 7లో..)

## ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు..

### నలుగురు మావోయిస్టులు హతం..?

రాయ్‌పూర్ : ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో మంగళవారం సాయంత్రం ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఇసుల్‌నార్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు క్యాంప్ నిర్వహిస్తున్నట్లు పోలీసు బలగాలకు పక్కా సమాచారం అందింది. దీంతో పోలీసులు మావోయిస్టుల క్యాంపు లక్ష్యంగా దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. మావోయిస్టుల క్యాంపును పోలీసులు ధ్వంసం చేశారు. నలుగురు మావోయిస్టులు మృతి చెంది ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

# 2 రోజులు.. 4 రాష్ట్రాలు..

## పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోడీ శ్రీకారం..



ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జులై 7,8 తేదీల్లో మొత్తం 4 రాష్ట్రాల్లో సుడిగాలి పర్యటనలు చేయనున్నారు. తెలంగాణతో పాటు ఛత్తీస్‌గఢ్, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్‌లో మోడీ పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా సుమారు సుమారు 36 గంటల్లో 5 నగరాల్లో దాదాపు 12 అభివృద్ధి కార్యక్రమాల్లో మోడీ పాల్గొననున్నారు. ఈ సందర్భంగా 4 రాష్ట్రాల్లో మొత్తం రూ.50 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మోడీ శ్రీకారం చుట్టనున్నారు. రాయ్‌పూర్, గోరఖ్‌పూర్, వారణాసి, వరంగల్, బికనీర్ నగరాల్లో సుమారు 50 ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించనున్నారు. ప్రధాని పర్యటన షెడ్యూల్ విషయానికి.. ముందుగా 7వ తేదీన, ప్రధాన మంత్రి ఢిల్లీ నుండి రాయ్‌పూర్‌కు వెళతారు. అక్కడ పలు ప్రాజెక్టులను ప్రారంభించి జాతికి అంకితం చేస్తారు. రాయ్‌పూర్- విశాఖపట్నం ఆరులైన్ల కారిడార్‌కు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారు. ఆపై ప్రధాని గోరఖ్‌పూర్‌కు వెళతారు. అక్కడ గీతా ప్రెస్‌లో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 3 వందేభారత్ రైళ్లను జెండా ఊపి ప్రారంభించనున్నారు. అలాగే గోరఖ్‌పూర్ రైల్వే స్టేషన్ పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు మోడీ. (మిగతా 7లో..)

# కేంద్రం, ఢిల్లీ ఎల్‌జీకి 'సుప్రీం' నోటీసులు..!

## డీఈఆర్‌సీ చైర్మన్ ప్రమాణస్వీకారం నిలిపివేస్తూ ఆదేశాలు..!



ఢిల్లీ: అధికారుల బదిలీకి సంబంధించిన ఆర్డినెన్స్ రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ ఢిల్లీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై భారత ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్ర చూడ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం మంగళవారం విచారించింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. అంతేకాకుండా ఢిల్లీ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్‌గా రిటైర్డ్ జస్టిస్ ఉమేశ్‌కుమార్ ప్రమాణ స్వీకారాన్ని సైతం జులై 11 వరకు సుప్రీంకోర్టు నిలిపివేసింది. సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిన్ పీఎస్ నరసింహ ధర్మాసనం పిటిషన్‌పై విచారణను వాయిదా వేసింది. జులై 11కు ముందు సమాధానాలను దాఖలు చేయాలని కేంద్రం, ఎల్‌జీని కోర్టు ఆదేశించింది.

**డీఈఆర్‌సీ చైర్మన్ ప్రమాణస్వీకారానికి ఎల్‌జీ ఆదేశాలు..**

ఢిల్లీ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్‌గా నియామకమైన జస్టిస్ (రిటైర్డ్) ఉమేశ్ నియామకమయ్యారు. అయితే, మంగళవారం ఉదయం 10 గంటల వరకు ప్రమాణస్వీకారానికి ఆదేశాలు జారీ చేయగా.. ఆయన ప్రమాణం స్వీకారం చేయలేదు. అలాగే ఢిల్లీ విద్యుత్ శాఖ మంత్రి అతిషి కుమార్ సైతం ప్రమాణస్వీకారం చేయాల్సి ఉండగా.. ఆమె ఆరోగ్య సంబంధిత సమస్యల కారణంగా కార్యక్రమాన్ని జులై 6వ తేదీకి వాయిదా వేశారు.

**ఆర్డినెన్స్‌పై ఢిల్లీ ప్రభుత్వం పిటిషన్**

ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం కేంద్రం జారీ చేసిన ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. కేంద్ర ప్రభుత్వ ఆర్డినెన్స్ రాజ్యాంగ విరుద్ధమని ఢిల్లీ ప్రభుత్వం ఆరోపించింది. కేంద్ర ప్రభుత్వ ఆర్డినెన్స్‌పై తక్షణమే స్టే విధించాలని సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో డిమాండ్ చేసింది. వాస్తవానికి అధికారుల బదిలీ, పోస్టింగ్ హక్కుల విషయంలో ఢిల్లీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. ఆప్ సర్కారుకు అనుకూలంగా తీర్పును ఇచ్చింది.

ఆ తర్వాత ఢిల్లీలోని గ్రూప్-ఏ అధికారుల బదిలీలు, వారిపై క్రమశిక్షణా చర్యల కోసం నేషనల్ క్యాపిటల్ పబ్లిక్ సర్వీస్ అథారిటీని ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది.

జై భీమ్
బహుజనులు అంటే ఎవరు?
ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్క మైనారిటీ SC,ST,BC,OC కులాల్లో ఉన్న ప్రజలందరు బహుజనులే
ఏకైక లక్ష్యం బహుజన రాజ్యాధికారం సాధించడమే
ఆలోచించండి!
➤2016 లెక్కల ప్రకారం నేషనల్ శాంపిల్ సర్వే (NSSO ) వారు కులాల జనాభా నిష్పతి
➤BC 41%,SC 20%, ST 9%, OC 30%
➤ప్రస్తుతం అనుభవిస్తున్న రిజర్వేషన్స్ BC 27%, SC15.5%, ST 7.5%, OC 50%
ఆలోచించండి!
రిజర్వేషన్ కావాలా? రిప్రజెంటేషన్ కావాలా?
జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ కావాలని ప్రతిపాదిస్తుంది
50% రిప్రజెంటేషన్
మహిళలకు 50% రిప్రజెంటేషన్ (రిజర్వేషన్స్) కల్పించడమే మా ధ్యేయం
బీసీలను సీఎం చెయ్యాలి
డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ చెప్పిన మాస్టర్ కీ ని సాధించడమే మా నినాదం
అధిక జనాభా ఉన్న BCని CM చేయాలనేది లక్ష్యం
మనం గెలవాలంటే MAM ను ఆచరించాలి
MAM అంటే
M : ఆశయా లకు, నీకు ,మద్దతు ఇచ్చే వాళ్ళని మెంబర్స్ గా చేసుకోవాలి, నిన్ను ఇష్టపడే వాళ్ళని నాయకుడిగా నామినేట్ చేయాలి
A : నిన్ను నీ కమిటీలను కాపాడటానికి అడ్వకేట్స్ కమిటీని పెట్టాలి
M : నిన్ను ప్రపంచానికి పరిచయం చేసి నాయకుడుగా గెలిపించడానికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మీ చేతిలో ఉండాలి
5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి MLA గా MLC గా ఉండాలని సమర్థిస్తుంది
కుల రహిత సమాజం
డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ కోరుకున్న కులరహిత సమాజం కోరకు కులాంతర వివాహం చేసుకున్న వారి పిల్లలకు మరియు కులం వద్దు అనేవారికి సమతా కులం అని నమోదు చేయటానికి మద్దతు.
శివ భాగ్య రావు బహుజన్,IRS-vrs
నేషనల్ కన్వీనర్
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
జై పూలే జై భీమ్ జై బహుజన్ జై భారత్

# కాంగ్రెస్ ఒకలా.. బీజేపీ ఇంకోలా..!




హైదరాబాద్, జూలై 4, :అంతర్గత కుమ్ములాటలు తెలంగాణ బీజేపీని గాడితప్పేలా చేశాయని విశ్లేషకులు అంటున్నారు. దీంతో కాంగ్రెస్ పుంజుకుని బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయంగా మారిందంటున్నారు. తెలంగాణ బీజేపీలో జరుగుతున్న సంఘటనలు "లాస్ట్ ది ప్లాట్" అనడానికి సరిగ్గా సరిపోయాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. తెలంగాణ బీజేపీలో అంతర్గత కుమ్ములాటల దృష్ట్యా, ఇప్పటివరకు అంతగా లెక్కల్లో లేని కాంగ్రెస్ పార్టీ ఒక్కసారిగా బీజేపీని అధిగమించినట్లు భావిస్తున్నారు. కేసీఆర్‌కు, బీఆర్ఎస్‌కు గట్టి పోటీదారుగా కాంగ్రెస్ మారిందంటున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు మరికొద్ది నెలలు మాత్రమే మిగిలి ఉన్న తరుణంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్, ఈటల రాజేందర్ వర్గంలోని నేతలకు మధ్య విభేదాలు తలెత్తాయి. నేతల అసంతృప్తితో తెలంగాణ బీజేపీలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవలి వరకు అధికార వ్యతిరేక ఓటును ఆకర్షించడానికి శక్తివంతంగా కనిపించిన బీజేపీ ఇప్పుడు నష్ట నియంత్రణలో నిమగ్నమై ఉన్నట్లు కనిపిస్తోంది. కాంగ్రెస్‌ను పోటీ నుంచి తప్పించామని, బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీ మాత్రమేనని ఆ పార్టీ చెబుతూ వచ్చింది. కానీ ఇప్పుడు రాష్ట్రంలో తన స్థానాన్ని కోల్పోయే పరిస్థితి వచ్చిందని విశ్లేషకులు అంటున్నారు. ఇప్పటి వరకూ బీఆర్ఎస్ కు ఏకైక ప్రత్యామ్నాయం తామే అని చెప్పిన బీజేపీ నాయకత్వంలో అంతర్గత పోరు మొదలైంది. దీనిని కాంగ్రెస్‌కు అనుకూలంగా మార్చుకుంది. అధికార బీఆర్ఎస్‌ను ఎదుర్కోవడానికి బీజేపీ కంటే కాంగ్రెస్‌ను మార్గంగా ఎంచుకుంటున్నారు పలువురు నేతలు. మునుగోడు ఉపఎన్నికలో ఎదురుదెబ్బ తగిలిన తర్వాత, బీజేపీ తనను తాను పునరుద్ధరించుకునేందుకు ఇతర పార్టీల నుంచి కొత్తగా చేరిన వారికి బాధ్యతలు అప్పగించడంతోపాటు అన్ని ప్రయత్నాలు చేస్తుంది. అయితే బండి సంజయ్ నాయకత్వాన్ని కొనసాగించాలనే జాతీయ నాయకత్వం ధోరణి, పార్టీలో సీనియర్‌లు కొత్తగా చేరిన వారి మధ్య గ్యాప్ మరింత పెంచింది. ఒకప్పుడు కేసీఆర్‌కు సహచరుడు, కేసీఆర్‌ను ఎదుర్కోవడానికి ట్రంప్ కార్డ్‌గా అంచనా వేసిన ఈటల రాజేందర్‌ను బీఆర్ఎస్ లేదా కాంగ్రెస్ నుంచి నేతలను బీజేపీలోకి ఆకర్షించే స్థాయికి తెచ్చారు. ఈటల ఈ విషయంలో ఘోరంగా విఫలమయ్యారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ, 2023లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లోనూ కేసీఆర్‌ను ఎదుర్కోవడానికి బండి సంజయ్ పార్టీ ఫేస్ గా చూపించాలని బీజేపీ భావించినా... అసంతృప్తులు బహిరంగంగా తిరుగుబాటు చేయడం ప్రారంభించి, బీజేపీ ఎదుగుదలకు భంగం కలిగించారని విశ్లేషకులు అంటున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండింటినీ ఎదుర్కోవడానికి బీజేపీ అంత బలంగా లేదని అంటున్నారు. అపర చాణక్యుడు" అని పేరు తెచ్చుకున్న బీజేపీ జాతీయ నాయకత్వం... ఇతర పార్టీలలోని నేతలను పార్టీలో చేర్చుకున్న తర్వాత కలిగే పరిణామాలను అంచనా వేయడంలో విఫలమైందని తెలుస్తోంది. బండి సంజయ్ నాయకత్వం మీద నమ్మకంతో జాతీయ నాయకత్వం పార్టీని పణంగా పెడుతోందని అంటున్నారు. పార్టీలో కొత్తగా చేరిన వారు తమ సామర్థ్యాలను గుర్తించడం లేదని లేదా వారి కృషికి తగిన విలువ ఇవ్వడం లేదని బహిరంగంగా చెప్పున్నారు. కేసీఆర్‌ను గద్దె దించాలనే పెద్ద ఉద్దేశంతో పార్టీలో చేరామని చెప్తున్న నేతలు... పార్టీలో ప్రాధాన్యత కోసం డిమాండ్ చేస్తున్నారని తెలుస్తోంది. ఈటల రాజేందర్ గ్రౌండ్ రియాలిటీస్ ను బయటపెట్టారు. ప్రత్యర్థి పార్టీల నుంచి ఫిరాయింపుదారులను బీజేపీలోకి లాగేందుకు ఆయన చేస్తున్న ప్రయత్నాలు ఏమైనా ఫలితాన్ని ఇస్తున్నాయా అని అడిగిన ప్రశ్నకు, ఇతర పార్టీల నేతలను చేర్చుకునే పనిలో ఉన్న ఈటల ఇలా అన్నారు: "ఇప్పుడు ఎవరూ బీజేపీలోకి మారడానికి ఇష్టపడడంలేదు. బదులుగా, నేను సంప్రదించిన నాయకులు నాకు రివర్స్ కౌన్సెలింగ్ ఇచ్చారు, నన్ను బీజేపీని వీడి కాంగ్రెస్‌లో చేరమని కోరారు."బీజేపీలో అంతర్గత పోరు మొదలవ్వడంతో... కాంగ్రెస్ నాయకత్వం ప్రజల గ్రౌండ్ లెవల్ సమస్యలపై దృష్టి సారించింది. దీంతో తమను బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయంగా చూపించింది. కర్ణాటక షాక్ నుంచి బయటపడి.. పార్టీని గాడిలో పెట్టేందుకు బీజేపీ నాయకత్వం బిజీగా ఉన్న సమయంలో అంతర్గత వివాదాలు చుట్టుముట్టాయి. ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో బీజేపీ నేతలు ప్రజల సమస్యలపై కార్యక్రమాలు నిర్వహించడం మానేసి తమలో తాము పోట్లాడుకోవడం గమనార్హం. నాయకత్వంలో మార్పు వచ్చినా, మరేదైనా నష్టాన్ని నియంత్రించే ప్రయత్నం చేసినా అది..కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడినట్లు' అవుతుందనే ఆందోళన బీజేపీ క్యాడర్‌లో ఉంది.

## యూనిఫాం సివిల్ కోడ్ అడుగులు

న్యూఢిల్లీ, జూలై 4, :ఉమ్మడి పౌరస్మృతి చట్టం దిశగా కేంద్రం వేగంగా అడుగులు వేస్తోంది. దానిలో భాగంగా.. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో కేంద్రం బిల్లును తీసుకురానుంది. ఈ మేరకు.. న్యాయవ్యవహారాల పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ భేటీకి న్యాయమంత్రిత్వ శాఖతోపాటు లా కమిషన్ అధికారులు హాజరయ్యారు. ఇక.. దేశంలోని పౌరులు అందరికీ ఒకే చట్టం ఉండాలని బీజేపీ భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే.. దేశ ప్రజలందరికీ ఒకే పౌర చట్టాన్ని తీసుకురావాలనే యోచనలో ఉంది. అందుకే.. ఉమ్మడి పౌరస్మృతి చట్టానికి సంబంధించి వచ్చే పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు తీసుకురావాలని చూస్తోంది మోదీ సర్కార్. అయితే.. ఈ ఉమ్మడి పౌరస్మృతి చట్టాన్ని కొన్ని విపక్ష పార్టీలు విమర్శిస్తున్నాయి. ఈ నేపథ్యంలో.. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఏం జరుగుతుందన్నది ఆసక్తిగా మారింది.

## హైదరాబాద్ మెట్రో నయా రికార్డు

హైదరాబాద్, జూలై 4, :హైదరాబాద్ మెట్రో కొత్త రికార్డు సృష్టించింది. నగరంలో కూల్ అండ్ సేఫ్ జర్నీని అందిస్తోన్న హైదరాబాద్ మెట్రో రైలు అతి తక్కువ సమయంలోనే ఎక్కువ మంది ప్రయాణికుల నుంచి ఆదరణ లభించింది. కాగా ప్రస్తుతం హైదరాబాద్ మెట్రో రైలు 40 కోట్ల ప్రయాణికుల మార్క్ ను చేరుకుంది. హైదరాబాద్ మెట్రో రైలు 2017 నవంబర్ 28న ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు హైదరాబాద్ మెట్రో రైలులో 40 కోట్ల మంది ప్రయాణం చేశారు. ఈ మేరకు హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ ఎన్ వీఎస్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ నగరంలో నిత్యం ట్రాఫిక్ అంతరాయం నుంచి బయటపడేందుకు జనాలంతా మెట్రోను ఆశ్రయిస్తున్నారు. దీంతో రోజు రోజుకూ ప్రయాణికుల సంఖ్య పెరుగుతోంది. దీంతో మెట్రోలో రోజుకు సగటున 4లక్షల 90 వేల మంది ప్రయాణిస్తున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. రాబోయే రోజుల్లో ఈ సంఖ్య 5లక్షలు దాటనున్నట్టు పేర్కొంటున్నారు. విశ్వనగరంగా పేరుగాంచిన హైదరాబాద్ శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రపంచంలోని పలు ప్రాంతాల నుంచి ప్రజలు ఈ భాగ్యనగరంలో జీవనం సాగిస్తుంటారు. కాగా పెరుగుతున్న జనాభాతో రోడ్లపై ప్రయాణాలు చేయడం వల్ల ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతోంది. దానితో ప్రజలకు ప్రయాణాన్ని మరింత సులభతరం చెయ్యడం కోసం మెట్రో రైలు ప్రయాణాన్ని తీసుకొచ్చింది ప్రభుత్వం. ఈ మెట్రో ప్రయాణంతో చాలా వరకు ట్రాఫిక్ ఇబ్బందిని తొలగిస్తూ ప్రజలకు ప్రయాణాన్ని మరింత చేరువచేస్తోంది.

# ఎంఐఎం ఓటు... ఎవరికి చేటు..!




హైదరాబాద్, జూలై 4,:తెలంగాణ పొలిటికల్ స్క్రీన్‌పై కొత్త చిత్రాలు కనిపించబోతున్నాయా? పతంగి పార్టీ కేంద్రంగా పరిణామాలు మారుతున్నాయా? పాతబస్తీ దాటి ఆ పార్టీ బయటికి వస్తే? నష్టం ఎవరికి? ఒంటరిగా పోటీ చేసి ఓట్లు చీలిస్తే? దెబ్బ పడేది ఎవరికి? అసలు మజ్లిస్ అధినేత మనసులో ఏముంది? లెట్స్ వాచ్. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీతో జట్టు కట్టేది ఎంఐఎం. తెలంగాణ ఏర్పాటయ్యాక మిత్రులు మారిపోయి బీఆర్ఎస్‌తో దోస్తీ కుదిరింది. ఇన్నాళ్ళు ఆ మైత్రి కొనసాగుతూ వస్తోంది. అయితే.. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎంఐఎం వరుస సభలతో హడావిడి చేయడం, అందులోనూ ఇన్నాళ్లూ మిత్రత్వం కొనసాగించిన బీఆర్ఎస్ సర్కార్ మీద విమర్శలు, ఆరోపణాస్త్రాలను సంధించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో 20 సీట్లలో పోటీ చేసిన ఓఎమ్.. 7చోట్ల గెలిచింది. ఇక 2018లో 8 అసెంబ్లీ సెగ్మెంట్స్‌లో పోటీ చేసి 7 స్థానాలు కైవసం చేసుకుంది. ఈ పరిస్థితుల్లో రాష్ట్రంలోని మిగతా రాజకీయపక్షాల కంటే ముందుగానే ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టినట్టు కనిపిస్తోంది ఎంఐఎం నాయకత్వం. అందరూ ఎన్నికల మూడ్‌లోనే ఉన్నా? ప్రచార సభల స్థాయిలో ఇంకా గేరప్ అవలేదు. కానీ? మజ్లిస్ పార్టీ నాయకత్వం మాత్రం రాష్ట్రాన్ని చుట్టేస్తోంది. దీన్నిబట్టి చూస్తే? ఎంఐఎం విస్తరణకు సిద్ధమైందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. హైదరాబాద్ పాతబస్తీలో గట్టి పట్టున్న మజ్లిస్ పార్టీ? ఆ ప్రాంతానికి వెలుపల పోటీ చేసినా? అది చాలా పరిమితంగా ఉండేది. కానీ? తాజాగా ఆ పార్టీ నాయకత్వపు తీరు చూస్తుంటే? తెలంగాణలో విస్తరించాలన్న పట్టుదల కనిపిస్తోందని అంటున్నారు విశ్లేషకులు. పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ? అధికార పార్టీని టార్గెట్ చేస్తున్న తీరు చూస్తే?. ఈసారి రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కువ సీట్లలో ఒంటరిగా పోటీ చేసే ఆలోచన ఉన్నట్టు చెబుతున్నారు. తెలంగాణలో ఈసారి బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ మధ్య ముక్కోణపు పోటీ ఖాయంగా కనిపిస్తోంది. ఎంఐఎం కూడా సింగిల్‌గా ఓల్డ్ సిటీ బయటికి వస్తే? కొన్ని సీట్లలో అయినా చతుర్ముఖ పోటీ తప్పక పోవచ్చు. ఒకవేళ అదే జరిగితే ఎవరి ఓట్లు చీలి ఎవరికి లాభం కలుగుతుందన్న విశ్లేషణలు జరుగుతున్నాయి. మజ్లిస్ పార్టీ పాతబస్తీ బయట సై అంటే? ముస్లిం మైనార్టీల ఓట్లు చీలడం ఖాయమంటున్నారు. అప్పుడు ఎవరికి పడాల్సిన ఓట్లు ఎటుపోతాయన్నది క్వశ్చన్. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం వెనక ముస్లింల ఓటు బ్యాంక్ ఉందన్నది ఫలితాలు చెప్పిన సత్యం. అంటే.. అక్కడ మైనార్టీ ఓట్లలో మెజార్టీ వాటా కాంగ్రెస్‌కే వెళ్ళిందన్న మాట. తెలంగాణలో కూడా చాలా నియోజకవర్గాల్లో ముస్లిం ఓట్లు చెప్పుకోతగ్గ స్థాయిలో ఉన్నాయి. మొత్తంగా కాకున్నా? అవి కొంతవరకు కాంగ్రెస్‌కు మళ్ళే అవకాశాలు ఉన్నాయి. ఇప్పుడు మజ్లిస్ ఆయా నియోజకవర్గాల్లో పోటీ చేస్తే? ఓట్లు చీలి కాంగ్రెస్‌కు నష్టం జరుగుతుందా? అన్న అంచనాలు సైతం ఉన్నాయి. అదే సమయంలో బీఆర్ఎస్‌కు సైతం ఓట్ల చీలిక భయం ఉందట. కానీ? ఎక్కువ నష్టం కాంగ్రెస్‌కే జరగవచ్చంటున్నారు విశ్లేషకులు.


## కాంగ్రెస్ పార్టీ మధిర నియోజకవర్గ స్థాయి లీడర్షిప్ డెవలప్మెంట్ మిషన్-కమిటీల ఏర్పాటు సమావేశం



మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంసెట్టిశెట్టి కిషోర్ అధ్యక్షతనమధిర నియోజకవర్గ స్థాయి లీడర్షిప్ డెవలప్మెంట్ మిషన్-కమిటీల ఏర్పాటు, కమిటీల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ మరియు నియోజకవర్గస్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు ఈ సందర్భంగా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చాలా ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఎస్టీ ,ఎస్సీ ప్రజలు మరియు యువత పెద్దయెత్తున రాజకీయాలలో రావాలని లీడర్స్ గా తయారు చేయాలనే ఉద్దేశంతో ఈ ప్రోగ్రాం నీ ఏఐసీసీ తీసుకొచ్చింది దాంట్లో బాగంగా మధిర నియోజకవర్గం లో ప్రారంభించడం జరిగింది ఈ ప్రోగ్రాం లో మధిర నియోజకవర్గంలో ప్రధమంగా ఉండాలని ఆయన అన్నారుఅదే విధంగా మధిర నియోజకవర్గం లీడర్షిప్ డెవలప్మెంట్ మిషన్ కోఆర్డినేటర్ వడ్డే నారాయణ మాట్లాడుతూ ఎస్సీ ,ఎస్టీ యువతను రాజకీయ నాయకులుగా తీర్చి దిద్దటమే ఈ ప్రోగ్రామ్ ముఖ్యఉద్దేశం అని అన్నారు మధిర నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలు బలోపేతం కావాలని.. ఏఐసీసీ, టీపీసీసీ శాసనసభాపక్ష నేత మల్లు భట్టి విక్రమార్క గారి ఆదేశాల మేరకు లీడర్షిప్ డెవలప్మెంట్ మిషన్-కమిటీల ఏర్పాటు కార్యక్రమం ప్రతి నియోజకవర్గంలో జరుగుతుందని, నియోజకవర్గంలో వార్డు, గ్రామ, మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి బలోపేతం చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాందాస్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా, బోనకల్ జడ్పిటిసి సుదీర్ బాబు, ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు, టిపిసిసి సభ్యులు శీలం ప్రతాప్ రెడ్డి, మధిర మున్సిపాలిటీ కౌన్సిలర్ ఎర్రగుంట లక్ష్మి, మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ వెంకటరమణ నాయక్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గద్దల లాలయ్య, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు పగిడిపల్లి డేవిడ్, మండల కిసాన్ సేల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఫయాజ్, మండల ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు కోరంపల్లి చంటి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిబండ్ల చిట్టిబాబు, పారుపల్లి విజయ్ కుమార్, ఎర్రగుంట రమేష్, నిడమనూరి వంశీకృష్ణ, మోదుగు బాబు, ప్రదీప్, బొల్లెద్దు రాజేంద్ర, కోట నాగరాజు, గొల్లమందల శీను, మాగం ప్రసాద్, ఆదిములం శ్రీనివాసరావు, మైలవరపు చక్రి, సంపసాల రామకృష్ణ మొదలగు వారు పాల్గొన్నారు


## ఆందోళన బాట పట్టిన మధ్యాహ్న భోజన కార్మికులు

మంచిర్యాల బ్యూరో, జూలై 03, ప్రజాపాలన.:మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ (సిఐటియు )ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం కార్యాలయ సూపరిడెంట్ సత్యనారాయణ కు పలు డిమాండ్ లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రంజిత్ కుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పదేపదే రాష్ట్ర ప్రభుత్వానికి చెపుతున్న ఇప్పటివరకు ప్రభుత్వం స్పందించలేదని అన్నారు. అందుకోసం జులై 10,11,12 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం బందు చేపడుతున్నామని తెలిపారు. జులై 13 వరకు ప్రభుత్వం స్పందించకపోతే జులై 14 తర్వాత సమ్మెలోకి వెళ్తున్నామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దాసరి రాజేశ్వరి మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ. విద్యార్థులకు అందించే భోజనాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పడాన్ని మేము వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. తమకు పెంచిన గౌరవ వేతనాన్ని నెలలు గడిచిన ప్రభుత్వం చెల్లించలేదని, జీవో 08 ప్రకారం పెరిగిన వేతనాలను ఏరియార్స్ తో సహా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వెంటనే మెనూ చార్జీలు వెంటనే పెంచాలని




తెలిపారు. ప్రతి కార్మికురాలికి ఐడి కార్డు, యూనిఫాంలు , వంట సామాగ్రి , కోడిగుడ్లు ఉచితంగా గ్యాస్ ను సబ్సిడీ ద్వారా అందించాలని తెలిపారు . తమ సమస్యలు ప్రభుత్వం పరిష్కారం చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కావేరి రవి సీఐటీయు నాయకులు, పద్మ, అంజలి, అరుణ, లక్ష్మి, గట్టమ్మా, పోసాక్క, భాగ్య, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## మోస్ట్ వైశ్యా పాపులర్ మెన్ లైమ్ లైట్ అవార్డు అందుకున్న రాచకొండ నాగేశ్వరరావు



మంచిర్యాల టౌన్, జూలై 04, ప్రజాపాలన : ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మోస్ట్ వైశ్య పాపులర్ మెన్ లైమ్ లైట్ అవార్డును మంచిర్యాలకు చెందిన సామాజిక వేత్త రాచకొండ నాగేశ్వరరావు కైవసం చేసుకున్నారు. తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో మోస్ట్ పాపులర్ లైమ్ లైట్ నిర్వాహకులు ఆన్ లైన్ లో ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు ఇందులో 75 మంది పోటీ పడగా మంచిర్యాలకు చెందిన రాచకొండ నాగేశ్వరరావు 24,644 ఓట్లు సాధించి 3044 ఓట్ల మెజార్టీతో ఈ మోస్ట్ పాపులర్ వైశ్య మెన్ అవార్డును దక్కించుకున్నారు. ఈనెల1 వ తేదీన హైదరాబాదు లోని జె ఆర్ సి కన్వెన్షన్ హాల్లో నిర్వాహకులు నిర్వహించిన కార్యక్రమంలో నిజామాబాద్ శాసనసభ్యులు బిగాలా గణేష్ గుప్తా, వైశ్య లైమ్ లైట్ అవార్డు ఫౌండర్ ఏమ్మడి శివకుమార్ ప్రతిష్టాత్మకమైన మోస్ట్ వైశ్య పాపులర్ లైమ్ లైట్ అవార్డును విజేత అయిన రాచకొండ నాగేశ్వరరావుకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రతిష్టాత్మకమైన మోస్ట్ పాపులర్ వైశ్యా మెన్ లైమ్ లైట్ అవార్డు దక్కించుకున్న ఆయనను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వైశ్య ప్రముఖులు అభినందించారు.

## శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థిని బాసర త్రిబుల్ ఐటీ కి ఎంపిక



మధిర జూలై 4 ప్రజాపాలన ప్రతినిధి:ఎర్రుపాలెం మండలం నారాయణపురం గ్రామానికి చెందిన తల్లపురెడ్డి. ఉదయశ్రీ స్థానిక శ్రీనిధి స్కూల్లో చదివి పదవ తరగతిలో 10/10 జి పి సాధించినది. నిన్న ప్రకటించిన బాసర త్రిబుల్ ఐటీ లో సీటు సాధించినదని స్కూల్ కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ శ్రీ బి. అంజన బాబు తెలిపారు, త్రిబుల్ ఐటీ కి ఎంపికైన విద్యార్థిని ని ప్రిన్సిపల్ బి. శ్రీనివాసరావు, డైరెక్టర్లు చందు, వెంకటనారాయణ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## మిర్చి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ



మధిర రూరల్ జులై 4 ప్రజాపాలన: స్థానికమార్కెట్ యార్డు మిర్చి కొనుగోలు కేంద్రంలో మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీ లిబంధం శ్రీనివాసరావు సమక్షములో కుడారపు కృష్ణ , దెందుకూరు రైతు మిర్చి ధర రూ . 24,500 రికార్డు ధర పలికింది . ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కటికల వెంకట సత్యనారాయణ రెడ్డి డైరెక్టర్ సందీప్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి జి సత్యనారాయణ మరియు రైతులు కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం వ్యాపారస్తులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

## శ్రీ రాజశ్యామల శత చండీ సౌర లక్ష్మి సహిత సుదర్శన అతిరుద్ర యాగాలు



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి : తాండూర్ పట్టణంలో ఎమ్మెల్యే నివాస గృహంలో జరిగాయి. యోగాలు ఎమ్మెల్యే నివాస గృహంలో మంగళవారం వైభవంగా జరిగాయి3 తేదీ నుండి 13వ తేదీ వరకు జరిగే యోగాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వారు హాజరయ్యే అవకాశం ఉంది. మంగళవారం రోజు శాసనసభ్యులు పంచాంగుల పైలెట్ రోహిత్ రెడ్డి అర్చకులకు సన్మానించి దుస్తులను ఫోటోను సన్మానించి ఇతర వస్తువులను ఇచ్చారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు రోహిత్ రెడ్డి మాట్లాడుతూ యోగా పూజ కార్యక్రమాలకు 11000 మంది జంటలు ఎక్కువ సంఖ్యన పాల్గొనినా పాల్గొనవచ్చు ఎలాంటి అభ్యంతరం లేదని పాల్గొనవచ్చునుని కోరారు. ఎక్కువ సంఖ్యలో భక్తులు పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు నర్సింలు, నరసింహారెడ్డి, దేవాలయ కమిటీల అధ్యక్షులు భాను, సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.

## రూ 1.10 కోట్లతో రెడ్డి మున్నూరు కాపు శ్మశానవాటిక అభివృద్ధి పనులకు శంకుస్థాపన



మేడిపల్లి, జూలై4 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉప్పల్ కూరగాయల మార్కెట్ సమీపంలో గల రెడ్డి, మున్నూరు కాపు , శ్మశానవాటిక పునర్నిర్మాణం కొరకు రూ.1.10 కోట్లతో వ్యయంతో అభివృద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డితో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మున్సిపల్ సర్కిల్ అధికారులు ఈఈ నాగేందర్, డిఈ నిఖిల్ రెడ్డి, ఏఈ సాయి కిరణ్ ,బీఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, మేకల మధుసూదన్ రెడ్డి, లేతాకుల రఘుపతి రెడ్డి, సత్యపాల్ రెడ్డి, ఉప్పల్ బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు వేముల సంతోష్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి మస్కా సుధాకర్, నాయకులు అన్య వెంకట్ రెడ్డి, వెంకట్ రెడ్డి , స్వీట్ హౌస్ రాజు, పంగ మహేందర్ రెడ్డి, గోరిగే ఐలేష్, సల్ల సందీప్ రెడ్డి, స్థానిక రెడ్డి కులస్తులు దుబ్బ నర్సింహా రెడ్డి ,గోనె ప్రభాకర్ రెడ్డి, చింతల నరసింహారెడ్డి, మేకల వెంకట్ రెడ్డి ,శామీర్పేట్ ధర్మ రెడ్డి ,గోనె అర్జున్ రెడ్డి ,మందుముల అంజి రెడ్డి, గొనే విద్యాసాగర్ రెడ్డి ,లాలాపేట్ నర్సింహా రెడ్డి, చెర్ల సుధాకర్ రెడ్డి, శామీర్పేట్ వినోద్ రెడ్డి, రెడ్డి గారి సత్తి రెడ్డి, మేకల కృష్ణ రెడ్డి, మున్నూరు కుల పెద్దలు నయాబు వెంకటేశ్వరరావు, పాండు,చుక్క చంద్రమోహన్, ఉల్చే రాజు, రోకటి రామ్, కంచర్ల శ్రీను , రాంచందర్ పాల్గొన్నారు.

## మధిరలో ఘనంగా కొణిజేటి రోశయ్య 91వ జయంతి వేడుకలు



మధిర జూలై 4 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నాడుశ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపము నందు ఘనంగా నిర్వహించిన కొణిజేటి రోశయ్య 90వ జయంతి కార్యక్రమంశ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు ఈ రోజున ఆర్యవైశ్య ముద్దుబిడ్డ, ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు రాష్ట్ర మాజీ గవర్నర్ కీర్తిశేషులు శ్రీ కొణిజేటి రోశయ్య 90వ జయంతి కార్యక్రమాన్ని శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు కురువెళ్ల కృష్ణ ఆధ్వర్యంలో రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు శ్రీ వనమా వేణుగోపాలరావు శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండప ప్రధాన కార్యదర్శి నాళ్ల శ్రీనివాసరావు, శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం మాజీ అధ్యక్షులు ఇరుకుల్ల లక్ష్మినరసింహారావు , తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి చారు గుండ్ల నరసింహమూర్తి, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ దోకుపర్తి సత్యంబాబు, మధిర పట్టణ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మిరియాల రమణ గుప్తా, బంజారా కాలనీ వెంకటేశ్వర స్వామి దేవాలయం అధ్యక్షుడు గుండెల ముత్తయ్య, రిటైర్డ్ ఎండిఓ మాధవరపు నాగేశ్వరరావు, చేడే రామకోటేశ్వరరావు, బొగ్గవరపు ఆంజనేయులు, నరసింహారావు, తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు. తదుపరి ఇటీవల కాలంలో పదవులు అలంకరించిన తెలంగాణ రాష్ట్ర మహాసభ కార్యదర్శిగా పదవి అలంకరించిన చారుగుండ్ల నరసింహమూర్తికి మరియు మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్గా పదవి అలంకరించిన దోకుపర్తి సత్యం బాబుకు శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం తరఫున వారి ఇరువురును ఘనంగా సన్మానించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు

## బొగ్గు నివారణపై రైల్వే అధికారికి వినపత్రం అందజేసిన నాయకులు



బోనకల్, జూలై 4 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రంలో రైల్వే స్టేషన్ వద్ద బొగ్గు రవాణా వలన ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి ఖమ్మంలోని రైల్వే చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ జాఫర్ కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరావు , టిడిపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రామనాథం మాట్లాడుతూ బోనకల్లో రైల్వే వ్యాగన్ల ద్వారా బొగ్గు దిగుమతి సమయంలో అక్కడ నుండి లారీలలో ఎగుమతి సమయంలో దుమ్ము బాగా లేవడం వలన చుట్టుపక్కల నివసించే వారికి అనారోగ్యం పాలవుతున్నారని, రైల్వే ప్లాట్ ఫామ్ బొగ్గు దుమ్ముతో నిండి ఉన్నదని, ఈ డస్ట్ వలన వికలాంగుల ఆశ్రమంలో ఇద్దరు పిల్లలు చనిపోయారని బొగ్గు వ్యాగన్లను వెంటనే నిలిపివేసి మరోచోటికి తరలించాలని రైల్వే అధికారికి తెలియజేశారు. కమర్షియల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ త్వరలోనే ఈ బొగ్గు రవాణాన్ని బోనకల్ నుండి పందిళ్ళపల్లి స్టేషన్ కి మారుస్తామని, అప్పటివరకు దుమ్ము లేవకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఎం నాయకులు గుగులోతు పంతు, తెల్లాకుల శ్రీనివాస్, టిడిపి నాయకులు రావుట్ల సత్య నారాయణ, వెంకట నరసయ్, ఉప్పర శ్రీను, కోలకొండ తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కండక్టర్




మధిర జూలై 4 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆర్టీసీ డిపోలో %ూ04ఖజ%0345 అను నెంబర్ గల మధిర డిపో బస్సులో ది.04.07.2023 నాడు అనిగండ్లపాడు గ్రామస్తురాలైన సావిత్రి అను ప్రయాణికురాలు వైరా బస్టాండ్ నందు బస్సు ఎక్కి బస్సు కదులుతన్న సమయంలో తన కొడుకు ఎక్కలేదని బస్సు నందు తన వెంట తెచ్చుకున్న బ్యాగ్ ను మర్చిపోయి హడావిడిగా దిగి వెళ్ళిపోయినది. కొద్దిసేపటి తర్వాత తన బ్యాగ్ పోయినదని వైరా బస్టాండ్ కంట్రోలర్ వద్ద తెలియజేసినది. వెంటనే కంట్రోలర్ ఆర్ ఉప్పలయ్య బస్సు కండక్టర్ ఐన జి సుశీల826345 కు ఫోన్ చేయగా బస్సు మొత్తం వెతికి బ్యాగ్ ను గుర్తించి బ్యాగ్ ను భద్రంగా తీసుకెళ్లి డిపోలో సెక్యూరిటీ సిబ్బందికి అప్పజెప్పినది. అట్టి బ్యాగ్ నందు అక్షరాల 2 లక్షల నగదు, బ్యాంకు బుక్, బట్టలు మరియు ఆధార్ కార్డులు ఉన్నాయి.ఇట్టి నగదును సెక్యూరిటీ సిబ్బంది, %ు×%3 టి సి ఎన్ రెడ్డి సమక్షంలో మధిర డిపో మేనేజర్ %ూ% దేవదానం చేతుల మీద సావిత్రి మరియు తన కొడుకు జామల్లానాయక్ కు అందజేశారు. దీనికి వారు డిపో మేనేజర్ కి ఆర్టీసీ సిబ్బంది కి కృతజ్ఞతలు తెలియజేసారు. మేము బస్సులో రాకున్ననూ బ్యాంకు లో మాదిరిగా చాలా భద్రంగా మా నగదు మాకు అందజేసినారని ఇందుకేనేమో ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితం అంటారు అని ఆమె తన కొడుకు ఇద్దరు సంతోషం వ్యక్తం చేశారు. ఆర్టీసీ డిపో సిబ్బందిని పలువురు అభినందనలు తెలిపారు.

## నేడు బోనకల్ మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపికలు



బోనకల్, జులై 4 ప్రజా పాలన ప్రతినిధి: మండల స్థాయి క్రీడా పాఠశాల ఎంపికలు బుధవారం జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల రావినూతల నందు ఉదయం 10 గంటలకు నుండి నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి ఎం.ఇందిరా జ్యోతి తెలిపారు. ప్రాథమిక పాఠశాలల్లో ప్రస్తుతం 4వ తరగతి, ఐదో తరగతి విద్యార్థులు మాత్రమే ఈ పోటీలలో పాల్గొనుటకు అర్హులు.4 వ తరగతి వారు 01.09.2013 నుండి 31.08.2014 మధ్య జన్మించి ఉండాలి. ఐదవ తరగతి విద్యార్థులు 01.09.2012 నుండి 31.08.2013 మధ్య జన్మించి ఉండాలి. ఈ ఎంపికలకు వచ్చే విద్యార్థులు పుట్టిన రోజు ధృవీకరణ పత్రం,ప్రస్తుతం చదువుతున్న పాఠశాల యొక్క స్టడీ సర్టిఫికెట్ తీసుకొని హజరు కావాలి. మండల విద్యాశాఖ అధికారి ఎం ఇందిరా జ్యోతి అధ్యక్షతన మంగళవారం జరిగిన మండల వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశంలో తెలియజేశారు .ఈ సమావేశంలో పి ఈ టి లు జి సైదేశ్వర రావు, కే. శ్రీనివాసరావు, మాధవరావు, ఐ.నారాయణ రావు, కె.విష్ణువర్ధన్, డీ. రవి కుమార్, యస్ శ్రీనివాస్ రావు, కె.సత్యనందం పాల్గొన్నారు.

## నూతన పిఆర్సి కమిషన్ని నియమించి వెంటనే ఐ. ఆర్. ని ప్రకటించాలి



మధిర జూలై 4 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక ఎస్ టి ఓకార్యాలయంలోతెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ డిమాండ్ పెన్షనర్ఆధ్వర్యంలో మధిరలో నిరసన ప్రదర్శన అనంతరం డిమాండ్ల పరిష్కారం కోరుతూ మధిర ఎస్ టి ఓ కి వినతిపత్రం అందజేతతెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు నూతన పిఆర్సి ప్రకటించాలని లితెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు వాసిరెడ్డి మల్లికార్జునరావులి డిమాండ్ చేశారు. మంగళవారం ఆ సంఘం మధిర డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన ప్రదర్శన కార్యక్రమం లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా లిడివిజన్ నాయకులు టి సాంబయ్యలి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పిఆర్సిని నియమించి వెంటనే ఐ ఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల మొదటి తేదీన పెన్షన్లు, జీతాలు చెల్లించాలని.. పెండింగ్లో ఉన్న రెండు డి ఏ లను విడుదల చేయాలని, ఈ కుబేర్ లో పెండింగులో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని, పెన్షనర్లనుంచి మినహాయించే కమ్యుటేషన్12 సంవత్సరాలకు కుదించాలని, 398 వేతనంపై పనిచేసిన ఉపాధ్యాయులకు రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, ఈ హెచ్ ఎస్ కింద అన్ని కార్పొరేట్ వైద్యశాలలో నాణ్యమైన వైద్యం అందించాలనిలి ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మధిర ఎస్ టి ఓకి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ లిజిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం నాగేశ్వరరావు, జిల్లా బాధ్యులు ఎన్. వీరబాబు, ఎస్ నాగేశ్వరరావు, మధు, మీరా ఖాన్, టి ఆంజనేయులు, ఎం ఆశీర్వాదం, డివిజన్ బాధ్యులు ఏ భాస్కరరావు, విశ్రాంత ఎండిఓ మురహర్రావు, గౌసుద్దీన్, ఎస్ ధనలక్ష్మి, వై జ్యోతి, ఫణింద్ర కుమారి, ఎం అరుణకుమారి, సిహెచ్ అరుణకుమారి, ఎన్ పద్మావతి, జి నాగేశ్వరావు, బి సుబ్బరాజు, పున్నారెడ్డి, బి ప్రభాకర్, టి వెంకటేశ్వరరావు, డి బుచ్చిబాబు, యస్.రాజారావు, వై రాఘవులు, జాన్ వెస్లీ, ఏడిపి మూర్తి, తల్ప సాయి, కె.అమర లింగం పాల్గొన్నారు.

## ఐఐఐటీ లో సీటు సాధించిన గ్రామీణ విద్యార్థిని శృతి



సైదాపూర్ ప్రజా పాలన జూలై 4: కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని సర్వాయిపేట గ్రామపంచాయతీ పరిధిలోని శివరాంపల్లి గ్రామానికి చెందిన గొట్టే కవిత కైలాసంల కూతురు గోట్టే శృతి నిన్న వెలబడిన ఐ ఐ ఐ టీ ఫలితాలలో ఆమెకు బాసరలోని ఐ ఐ ఐ ఐటీ కాలేజీలో సీటు వచ్చిందని కళాశాల ప్రిన్సిపాల్ ఫర్హానా తెలిపారు ఉపాధ్యాయ బృందం విద్యార్థులువిద్యార్థిని శృతికి త్రిబుల్ ఐటీ లో సీటు రావడం పట్ల గ్రామ సర్పంచ్ ఏనుగుల ఐలయ్య గ్రామానికి మండలానికి మోడల్ స్కూల్ కి మంచి పేరు తీసుకురావాలన్నారు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ విద్యార్థినికి త్రిబుల్ ఐటీ రావడం పట్ల హర్షం వ్యక్తం చేసి అభినందించారు




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 05, జులై 2023

## ఎఫ్‌సిఐ వికృత తర్కం

కేంద్రం వద్ద తగినంతగా బియ్యం నిల్వలు లేనందువలన అమ్మడం సాధ్యపడడం లేదన్నది మొదటి కారణం. మరి అటువంటప్పుడు కొద్ది రోజుల్లోనే 5 లక్షల టన్నుల బియ్యాన్ని, 4 లక్షల టన్నుల గోధుమల్ని అమ్మబోతున్నట్టు ఏ విధంగా ప్రకటించారు ? కర్ణాటక ప్రభుత్వం అడిగినది 2.46 లక్షల టన్నుల బియ్యాన్ని మాత్రమే. ఆ మేరకు ఎఫ్‌సిఐ కర్ణాటకకు అమ్మవచ్చు. కాని, ఎఫ్‌సిఐ రాష్ట్ర ప్రభుత్వానికి కాకుండా బియ్యం వ్యాపారులకు అమ్మడానికి సిద్ధమైంది. ఆహారధాన్యాల ధరల పెరుగుదలకు కారణం వాటి డిమాండ్ పెరగడమే వాస్తవం అయితే అప్పుడు ప్రభుత్వమే నేరుగా ఆహారధాన్యాలను వినియోగదారులకు అందించడం వల్ల మార్కెట్‌లో డిమాండ్ తగ్గి ధరలు తగ్గుతాయి. అదే వ్యాపారులకు ఆహారధాన్యాలను అమ్మితే వారు వాటిని వెంటనే మార్కెట్‌లో అమ్మకానికి పెడతారన్న గ్యారంటీ ఏమీ లేదు. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం "అన్న భాగ్య" పథకాన్ని జులై 1వ తేదీ నుండి అమలు చేస్తామని ప్రకటించింది. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రతీ కుటుంబానికీ నెలకు 10 కిలోల చొప్పున బియ్యాన్ని ఉచితంగా అందజేయాలన్నది ఆ పథకం లక్ష్యం. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఆ కుటుంబాలకు నెలకు 5 కిలోల చొప్పున బియ్యాన్ని ఉచితంగా అందిస్తోంది. దానికి మరో 5 కిలోలను అదనంగా చేర్చి ఒక కోటి 19 లక్షల మంది నిరుపేదలకు అందించాలన్నది కర్ణాటక ప్రభుత్వం ఉద్దేశ్యం. ఇప్పుడు ఈ పథకం చిక్కుల్లో పడింది. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సిఐ) కర్ణాటక ప్రభుత్వానికి బియ్యం అమ్మడానికి నిరాకరించింది. కేంద్ర ప్రభుత్వం కరోనా కాలంలో మొదలుపెట్టిన అంత్యోదయ పథకాన్ని ఎత్తివేయాలని కొంతకాలంగా యోచిస్తోంది. కర్ణాటక ప్రభుత్వం గనుక అన్న భాగ్య పథకాన్ని మొదలుపెడితే కేంద్రం అంత్యోదయను కొనసాగించాల్సి వుంటుంది. ఎఫ్‌సిఐ నిరాకరించిన అనంతరం ఇతర కేంద్ర ఏజన్సీల నుండి గాని, వేరే రాష్ట్రాలనుండి కాని బియ్యాన్ని కొనుగోలు చేయడానికి కర్ణాటక ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. కాని వాటి వద్ద తగినంత నిల్వలు లేవు. పైగా ఆ కేంద్ర ఏజన్సీలు కూడా కర్ణాటకకు బియ్యం అమ్మకుండా కేంద్రం అడ్డు పడవచ్చు. పైగా ఈ విధంగా కొనుగోలు చేయడం వలన బియ్యం ఖరీదు పెరుగుతుంది. స్కీమును అమలు చేయడానికి ఎక్కువ సొమ్ము ఖర్చవుతుంది. రాష్ట్ర బడ్జెట్ మీద అదనపు భారం పడుతుంది. బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వానికి, ప్రతిపక్ష పాలనలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య ఏదో అరుదుగా జరిగిన ఘర్షణ కాదిది. అధికారాలు విపరీతమైన రీతిలో కేంద్రీకరించబడిన వైనం ఇది. కేవలం రాజకీయ కారణాల కోసం, అందునా, ఒక ప్రతిపక్ష పాలిత ప్రభుత్వం ప్రజాదరణ పొందకుండా ఉండడానికి కేంద్రం చేస్తున్న కుట్ర ఇది. అందుకోసమే ఒక ప్రజానుకూల కార్యక్రమాన్ని చెడగొట్టింది. ఒకపక్క కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఈ అన్న భాగ్య పథకాన్ని అమలు కానీయకుండా అడ్డుపడుతూ వుంటే, మరోపక్క రాష్ట్రంలోని బిజెపి పార్టీ అక్కడ ఏర్పడ్డ కొత్త ప్రభుత్వం ఎన్నికల హామీలన్నింటినీ అమలు చేయాల్సిందేనంటూ గొంతెత్తి అరుస్తోంది. రాష్ట్రాలలో ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు చేపట్టినప్పుడు వాటిని కేంద్రం వ్యతిరేకించడం కొత్తేమీ కాదు. గతంలో కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆహారధాన్యాలను సబ్సిడీపై ప్రజలకు అందించే పథకాన్ని కుదించి కేవలం పేదవారికే దానిని పరిమితం చేసింది. అప్పటికి కేరళలో సార్వత్రిక ప్రజా పంపిణీ వ్యవస్థ అమలులో ఉంది. ఆ పథకాన్ని కొనసాగించడానికి కేరళ లోని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం అదనపు బియ్యాన్ని రాష్ట్రంలోనే కొనుగోలు చేసింది. నిజానికి ఎఫ్‌సిఐ కేరళ రాష్ట్రం నుండి లెవీ బియ్యాన్ని సేకరించదు. బియ్యం ఉత్పత్తిలో కేరళ లోటు రాష్ట్రంగా ఉండడమే దానికి కారణం. అయినా, ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం ఏ మేరకు అదనంగా బియ్యాన్ని రాష్ట్రంలో సేకరించిందో, ఆ మేరకు ఎఫ్‌సిఐ తన సరఫరాను కుదించింది! అనవసరమైన, అవాంఛనీయమైన కేంద్రీకరణ అనేది కొత్తేమీ కాదు. కాని బిజెపి ప్రభుత్వం ఆ ప్రక్రియను ఇంతకు మునుపెన్నడూ లేనంతగా అమలు చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం బహిరంగ మార్కెట్‌లో కూడా కొనుగోలు చేయడానికి వీలులేని పరిస్థితులను కల్పిస్తోంది. ఈ విధంగా ఒక రాష్ట్ర ప్రభుత్వం పట్ల అనుసరిస్తున్న కక్షపూరిత వైఖరి నిజానికి ఆ రాష్ట్రంలోని పేదలమీద సాగిస్తున్న దాడి అని గ్రహించాలి. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రదర్శిస్తున్న వ్యతిరేకత వలన నష్టపోతున్నది పేదలే. ఎఫ్‌సిఐ కర్ణాటక ప్రభుత్వానికి బియ్యం అమ్మడానికి నిరాకరించడం వెనుక రాజకీయ దురుద్దేశాలేమీ లేవంటూ బిజెపి నాటకం ఆడుతోంది. కాని బియ్యం అమ్మకపోడానికి చెప్తున్న కారణాలు ఏవీ సరైనవి కావు. కేంద్రం వద్ద తగినంతగా బియ్యం నిల్వలు లేనందువలన అమ్మడం సాధ్యపడడం లేదన్నది మొదటి కారణం. మరి అటువంటప్పుడు కొద్ది రోజుల్లోనే 5 లక్షల టన్నుల బియ్యాన్ని, 4 లక్షల టన్నుల గోధుమల్ని అమ్మబోతున్నట్టు ఏ విధంగా ప్రకటించారు? కర్ణాటక ప్రభుత్వం అడిగినది 2.46 లక్షల టన్నుల బియ్యాన్ని మాత్రమే. ఆ మేరకు ఎఫ్‌సిఐ కర్ణాటకకు అమ్మవచ్చు. కాని, ఎఫ్‌సిఐ రాష్ట్ర ప్రభుత్వానికి కాకుండా బియ్యం వ్యాపారులకు అమ్మడానికి సిద్ధమైంది. ఎందుకిలా చేస్తోంది? అన్న ప్రశ్నకు చెప్తున్న సమాధానం ఏమిటి? వ్యాపారులకు బియ్యం అమ్మితే దాని వలన మార్కెట్‌లో ధరల పెరుగుదలను అరికట్టడం వీలౌతుందట. ఎఫ్‌సిఐ చైర్మన్ మీడియా ముందు చాలా స్పష్టంగా ఈ విషయాన్ని ప్రకటించారు. బహిరంగంగా బియ్యాన్ని మార్కెట్‌లో అమ్మడం వలన ఆహారధాన్యాల ధరలు మార్కెట్‌లో తగ్గుతాయని చెప్పారు. ఇది చాలా వికృతమైన వాదన. ఆహారధాన్యాల ధరల పెరుగుదలకు కారణం వాటి డిమాండ్ పెరగడమే వాస్తవం అయితే అప్పుడు ప్రభుత్వమే నేరుగా ఆహారధాన్యాలను వినియోగదారులకు అందించడం వల్ల మార్కెట్‌లో డిమాండ్ తగ్గి ధరలు తగ్గుతాయి. అదే వ్యాపారులకు ఆహారధాన్యాలను అమ్మితే వారు వాటిని వెంటనే మార్కెట్‌లో అమ్మకానికి పెడతారన్న గ్యారంటీ ఏమీ లేదు. వారు వాటిని నిల్వచేయవచ్చు. అప్పుడు ఆహారధాన్యాల ధరలు తగ్గవు. అదే ఆహారధాన్యాలను గనుక రాష్ట్ర ప్రభుత్వాలకు విడుదల చేస్తే అవి నేరుగా ప్రజలకు చేరుతాయి. అప్పుడు ధరలు తగ్గుతాయి. 1972లో కూడా ఇదేమాదిరిగా జరిగింది. అప్పుడు పంటలు దెబ్బతిన్నాయి. అందువలన ఆహారధాన్యాలకు కొరత ఏర్పడవచ్చునన్న అంచనాతో వాటి ధరలను బాగా పెంచివేశారు. అప్పటి ప్రభుత్వం దగ్గర నిల్వలు సరిపడా ఉన్నాయి. అప్పుడు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా బియ్యం విడుదల చేసివుంటే, ప్రజానీకంలో గణనీయమైన భాగం బహిరంగ మార్కెట్‌కు రాకుండా దూరంగా ఉండేవారు. దానివలన బహిరంగ మార్కెట్‌లో బియ్యం డిమాండ్ తగ్గివుండేది. కాని ఇందిరాగాంధీ ప్రభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేయడానికి బదులు ఆ నిల్వలను బహిరంగ మార్కెట్‌లో అమ్మడానికి పూనుకుంది. బియ్యం వ్యాపారులు మహదానందంగా నిల్వలను అన్నింటినీ కొనుగోలు చేసి దాచిపెట్టారు. దాంతో ద్రవ్యోల్బణం యథాతథంగా కొనసాగింది. అది జరిగి యాభై సంవత్సరాలు గడిచిపోయాయి. ఇప్పుడు బిజెపి ప్రభుత్వం మళ్ళీ అదే పొరపాటు చేయడానికి సిద్ధపడుతోంది. ఇక్కడ మరో వాదన రావచ్చు.

# విశ్వగురు విద్వేషం, వేధింపుల పరివారం

ఇది ఎవరో విలేకరి విషయమే అనుకుంటే సాక్షాత్తూ అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా విషయంలోనూ ఇదే అప్రజాస్వామిక పోకడలు ప్రదర్శించారు బిజెపి పరివార్ నేతలు. భారత దేశం మైనార్టీల హక్కుల రక్షణ గురించి జాగ్రత్త వహించాల్సి వుంటుందని ఒబామా అనడం బిజెపి భరించలేకపోయింది. నేనే బైడెన్ స్థానంలో వుంటే ఈ సమస్యను తప్పక ప్రస్తావించేవాడినని కూడా ఒబామా అన్నారు. వెంటనే పరివార్ రంగంలోకి దిగింది. ఒబామా అయినా సిద్దిఖి అయినా ప్రైవేటు వ్యక్తులుగానే మాట్టాడారు తప్ప



అమెరికా తరపున కాదు. తమకు ఇబ్బంది కలిగింది గనకనే కనీస దౌత్య మర్యాదలు కూడా పాటించక ఒబామాపై విరుచుకుపడటం బిజెపి ద్వంద్వనీతికి అద్దం పడుతుంది. కొంత కాలం కిందట బిబిసి ఆనాటి గుజరాత్ పరిస్థితిపై డాక్యుమెంటరీ ప్రసారం చేసినప్పుడు కూడా మోడీ సర్కార్ ఇలాగే దాడి చేసింది. దానిపై నిషేధం విధించి మనకు ప్రజాస్వామ్యం, పత్రికా స్వేచ్ఛ పట్ల గౌరవం లేదని చాటుకుంది. ఎన్‌డి టి.వి, వైర్ వంటి వాటితో సహా మీడియా సంస్థలపై ఎలా ఒత్తిడి సాగిందీ అందరికీ తెలుసు. అది ముదిరి ఇప్పుడు అంతర్జాతీయ స్థాయికి చేరిందన్నమాట. ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా పర్యటన ఏదో అసాధారణ సందర్భమైనట్టు ప్రచారం జరిగింది. అమెరికా స్టేట్ విజిట్ (ప్రభుత్వ పర్యటన)కు ఆహ్వానించడం అరుదైన గౌరవంగానూ మీడియా హైప్ ఇచ్చింది. అమెరికా రాజ్యాంగం ప్రకారం అది విశేషం కావచ్చు గాని అదేదో ప్రపంచానికే ప్రతిష్ట అన్నట్టు చెప్పడం కన్నా హాస్యాస్పదమైన విషయం మరోటి వుండదు. అధికార అనధికార పర్యటన, కార్యక్రమ పర్యటన, కార్యక్రమ సహిత అధికార పర్యటన ఇన్ని వుంటాయట. వాస్తవానికి మొదటి రెండింటిలో అన్నీ కలసి వున్నాయి. కాని ప్రపంచాధిపత్య రాజకీయాలలో అమెరికా అనేక వ్యవహారాలు జరపడానికి వీలుగా అధ్యక్షుడికి మట్టి అంటకుండా ఇన్ని రకాలు నిర్ణయించారు. అధ్యక్షుడు ఆహ్వానిస్తేనే అది రాజ్య పర్యటన. ఇంతవరకూ ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్, దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యెాల్ లను మాత్రమే బైడెన్ ఆహ్వానించారట. అంటే మోడీకి ఎంత ప్రాధాన్యత అన్నది ఆనందం. అదెంత దూరం వెళ్లిందంటే మొదటిసారి శ్వేత సౌధం తలుపులు తనను పిలిచాయని ప్రధాని కూడా పరవశంగా ట్వీట్ చేసేంత! నిజానికి ఇండియా వంటి చరిత్ర, ప్రతిష్ట కలిగిన దేశాధినేత మరో దేశానికి వెళ్లి అంతగా ఆనందోత్సాహాలు వెలిబుచ్చడం దేనికి నిదర్శనమవుతుందో చెప్పనవసరం లేదు. మర్యాదలకింద వదిలేద్దాం. ఈ పర్యటన ఫలితాలేమిటి, భారత దేశం అమెరికా ధృతకాష్ట్ర కౌగిలిలో చిక్కుకోవడం ఎటు దారితీస్తుంది... ఇదివరకే ప్రజాశక్తి వ్యాసాలలో వివరంగా ప్రస్తావించబడింది. కాగా విశ్వగురుగా మనకు మనం చెప్పుకుంటున్న విశ్వవేదికపై మన ప్రజాస్వామ్యం పట్ల ఎలాంటి అభిప్రాయం ఏర్పడుతోంది అనేది మీడియాలో అంతగా చర్చకు నోచుకోని మరో కోణం.

### మస్క్ నోట కూడా...

ఏదో సామెత చెప్పినట్టు ఇండియా పట్ల ప్రపంచ దేశాల తాజా అంచనా ఎలా వుందో మోడీ వైట్‌హౌస్ చేరకముందే తెలిసిపోయింది. పారిశ్రామికవేత్తలు వరస కట్టి ఆయనను కలుసుకుంటున్నారని పెద్ద హంగామా చేశారు. వారిలో ఒకరైన విపరీత వాణిజ్యవేత్త ఎలన్ మస్క్ 'టెస్లా' కార్ల కంపెనీ ప్రారంభించేందుకు ఆసక్తి చూపుతున్నారన్న వార్త బాగా ప్రచారంలో పెట్టారు. మస్క్ మోడీని కలుసుకున్నాక మీడియాతో మాట్లాడుతూ ప్రశంసలతో ముంచెత్తారు. అయితే 'మీ యాజమాన్యం లోని ట్విటర్‌పై మోడీ ప్రభుత్వం ఆంక్షలు విధిస్తుందట కదా...' అని విలేకరులు అడిగితే సమాధానం దాటేశారు (రైతాంగ నిరసనలపై ట్విటర్ ఇవ్వడం పట్ల కేంద్రం అభ్యంతరాలు తెల్పిందనీ వాటిని తొలగించవలసి వచ్చిందని ట్విటర్ బాధ్యుడైన ఆయన అంతకు ముందు ప్రకటించి వున్నారు). మళ్లీ మళ్లీ అడిగినపుడు ఏ దేశంలోనైనా అక్కడి చట్టాల ప్రకారమే పని చేస్తుంటామని దాటవేత సమాధానమిచ్చారు. ఇక స్టేట్ విజిట్ లేదా రాజ్య పర్యటనలో అదనపు ఆకర్షణ లాంఛనాలే. వాటిలో స్వాగతాలు, విందులతో పాటు ఉమ్మడిగా మీడియా గోష్టి నిర్వహించడం ముఖ్యమైంది. అసలు అమెరికా తన వ్యూహాలకు లోబడి వుండే వారికే ఈ ఆహ్వానం అందిస్తుంది. మన దేశం కోణంలో చూస్తే ప్రధానిగా మోడీ మీడియాతో మాట్లాడటం, ప్రశ్నలకు స్పందించడం ఇంతవరకూ తెలియని విషయం. ఆయన ఇండియాలో వుండగా ఎందుకు మీడియాను పిలవకుండా తిరుగుతారో కూడా స్పష్టమైపోయింది. గుజరాత్ ముఖ్యమంత్రిగా వుండగా టీవీ ఇంటర్వ్యూలను పూర్తిగా బహిష్కరించడం కూడా ఇందుకే. 'చరిత్ర అడక్కు చెప్పింది విను' చందంగా తన మన్‌కీ బాత్ వినిపించడం తప్ప జన్ కీ బాత్ వినడం ఆయన నిఘంటువు లోనే వుండదు. కనక ఆయన అమెరికాలో ముఖాముఖి విలేకరులతో మాట్లాడటం పెద్ద వార్తయింది.

### మైనార్టీల మాటేంటి మోడీజీ ?

మళ్లీ వైట్‌హౌస్‌కు వస్తే మీడియా గోష్టిలో సబ్రీనా సిద్దిఖి అనే మహిళా జర్నలిస్టు ప్రశ్న ఆయనకూ సంఘ పరివారానికి బొత్తిగా మింగుడు పడలేదు. నిజానికి మోడీ పర్యటనకు ముందే వైట్‌హౌస్ తాము అధికారికంగా మైనార్టీల పరిస్థితిపై మోడీతో మాట్లాడనున్నట్టు స్పష్టం చేశారు. మాట్లాడారు కూడా. 'వాల్‌స్ట్రీట్ జర్నల్'కు చెందిన సిద్దిఖి ఇండియాలో మైనార్టీల పరిస్థితుల గురించి వారిపై వివక్ష గురించి మోడీని నేరుగా అడిగారు. భావ ప్రకటనా స్వేచ్ఛను ఎలా కాపాడతారని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో అందరూ సమానమేననీ, భారత రాజ్యాంగం లౌకిక రాజ్యాంగాన్ని అనుసరిస్తున్నందున మతపరమైన వివక్షకు అవకాశమే లేదని అందుకే బైడెన్ తనతో అదే అన్నారని మోడీ సమర్థనతో బయటపడ్డారు, ప్రజాస్వామ్యం మా డిఎన్ఎలో వుందన్నారు. ఇవన్నీ సూక్తులే తప్ప ఆమె ప్రశ్నకు సమాధానాలు కాదు. ఇదంతా ఒక ఎత్తయితే తర్వాత జరిగిన ప్రహసనం మరో ఎత్తు. సిద్దిఖి అలా ప్రశ్నించినందుకు ఆమెపై సంఘపరివారీయులు (ట్రోలింగ్స్) మొదలెట్టారు. ఆమె ఉద్దేశపూర్వకంగానే ఈ అంశం లేవనెత్తారని దాడి చేశారు. బిజెపి ఐ.టి విభాగం బాధ్యుడైన అమిత్ మాలవీయ ట్వీట్ చేస్తూ మోడీ ఆమె దురుద్దేశాన్ని తుత్తునియలు చేశారని పొగడ్తలు గుప్పించారు. ఇవన్నీ భరించలేని సిద్దిఖి 2011లో భారత క్రికెట్ టీమ్ విజయం సాధించినప్పుడు ఆ డ్రస్సు వేసుకుని తండ్రితో కలసి కేరింతలు కొడుతున్న తన చిన్నప్పటి ఫోటో ఒకటి ట్వీట్ చేశారు. కొన్నిసార్లు ఫోటోలే ఎక్కువ విషయాలు చెబుతాయని వ్యాఖ్య జోడించారు. మరోవంక వైట్‌హౌస్‌లో జరిగిన గోష్టిలో ప్రశ్న వేసిన వారినే ఇలా వెంటాడి వేధించడం అమెరికా లోనూ విమర్శలకు గురైంది. చివరకు అక్కడి ఉన్నతాధికారి జాన్ కిర్బీని మోడీ పర్యటన ముగిశాక జరిగిన గోష్టిలో ఆమెను అదే పత్రిక ప్రతినిధి ఈ విషయమై అడిగినపుడు మీడియా గోష్టిలో దీనిపై తమ అసమ్మతి ప్రకటించారు. ప్రశ్నించిన వారిని ఇలా వెంటాడటం సరైంది కాదని స్పష్టం చేశారు. ఆమెతో పాటు పత్రికా వ్యవహారాల కార్యదర్శి కెరెన్ జీన్ పిర్రే కూడా వేధింపులను ఖండించారు

### ఒబామా అయితే మాకేంటి ?

ఇది ఎవరో విలేకరి విషయమే అనుకుంటే సాక్షాత్తూ అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా విషయంలోనూ ఇదే అప్రజాస్వామిక పోకడలు ప్రదర్శించారు బిజెపి పరివార్ నేతలు. డెమొక్రటిక్ పార్టీ నాయకుడూ తొలి నల్లజాతి అధ్యక్షుడు అయిన ఒబామా ఎప్పుడూ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం పరిపాటి. మోడీ ప్రధాని అయిన కొత్తలో వచ్చిన ఒబామా మత సామరస్యం గురించి, ఆర్భాటాలకు దూరంగా వుండాల్సిన అవసరం గురించి చెప్పడం గుర్తుండే వుంటుంది. మోడీని నరేంద్ర అనీ, బరాక్ అని పిలుచుకునేంత చనువు వారి మధ్య ఏర్పడిందని అప్పట్లో చెప్పేవారు. భారత దేశం మైనార్టీల హక్కుల రక్షణ గురించి జాగ్రత్త వహించాల్సి వుంటుందని ఒబామా అనడం బిజెపి భరించలేకపోయింది. నేనే బైడెన్ స్థానంలో వుంటే ఈ సమస్యను తప్పక ప్రస్తావించేవాడినని కూడా ఒబామా అన్నారు. వెంటనే పరివార్ రంగంలోకి దిగింది. ఒబామా ఆఫ్రికన్ ముస్లిం మూలాలు గలవాడు కావడం వారి కోపాన్ని రెట్టింపు చేసింది. ఇటీవలి కాలంలో చవకబారు వ్యాఖ్యలకు మారుపేరుగా మారిన అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వ శర్మ 'హుసేన్ గనక ఇలా చేయడంలో ఆశ్చర్యమేమీ లేద'ని ఆయనను మత కోణంలో అవహేళన చేస్తూ ట్వీట్ పెట్టారు. వాస్తవంలో ఒబామా క్రైస్తవుడే గాక వారి మతాచారాలు పాటిస్తారు! శర్మ తర్వాత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మరింత తీవ్రంగా సుదీర్ఘంగా ఇదే విషయమై దాడి చేశారు. ఒబామా హయాంలో అమెరికా ఏ ముస్లిం దేశాలపై దాడి చేసిందీ ఏకరువు పెట్టారు. వాస్తవానికి ఆ సమయంలో భారతదేశం లేదా బిజెపి అందుకు అభ్యంతరం చెప్పిందేమీ లేకపోగా అమెరికా నాయకత్వంలో టెర్రరిజంపై పోరాటంలో పాల్గొనాలని వత్తాసు పలికింది. బిన్ లాడెన్ వంటి వారికి అమెరికానే అండగా నిల్చిన విషయం మర్చిపోయింది. డోనాల్డ్ ట్రంప్ హయాంలోనైతే మోడీ ఎంతగా చెట్టపట్టాలేసుకుందీ ఎవరూ మర్చిపోరు. ఆఖరుకు ఒకరికొకరు ఎన్నికల ప్రచారంలోనూ సహకరించుకున్నంత పనిచేశారు. ట్రంప్‌కు మద్దతు పలకడంలో మోడీ మామూలు దౌత్య మర్యాదలను కూడా దాటిపోవడం అమెరికాలోనూ విమర్శకు గురైంది. అలాంటి ప్రభుత్వంలో కీలక మంత్రిగా వున్న నిర్మలా సీతారామన్ ఇప్పుడు మాత్రం వాటన్నిటినీ గుర్తు చేస్తూ 'మా వ్యవహారాలలో మీ జోక్యం ఏమిట'ని రెచ్చిపోయారు. ఆరు ముస్లిం దేశాలపై దాడి చేసిన అమెరికా మాకు మైనార్టీల గురించి చెప్పడమేమిటని రెచ్చిపోయారు. అంతటితో ఆగక ప్రతిపక్షాలనూ జత చేశారు. తాము కేవలం అభివృద్ధిపైనే దృష్టి పెట్టి కష్టపడుతుంటే ప్రతిపక్షాలు సరైన సమస్యలపై పోరాడలేక అమెరికా మాజీ అధ్యక్షుడితో కలసి ఈ అప్రధానమైన అంశం ఎత్తుకున్నారని వాపోయారు. దేశంలో ప్రభుత్వాన్ని మార్చడం కోసం పాకిస్తాన్‌తో చేతులు కలిపాయని, విదేశీ టూల్‌కిట్లు దిగుమతి చేసుకుంటున్నారనీ కాంగ్రెస్‌పై తీవ్ర ఆరోపణ చేశారు. రాజ్‌నాథ్ సింగ్ వంటి సీనియర్ మంత్రి కూడా ఇదే పాట పాడటం గమనించదగింది.

### కళ్లు మూసుకున్న పిల్లి

ఒబామా అయినా సిద్దిఖి అయినా ప్రైవేటు వ్యక్తులుగానే మాట్లాడారు తప్ప అమెరికా తరపున కాదు. తమకు ఇబ్బంది కలిగింది గనకనే కనీస దౌత్య మర్యాదలు కూడా పాటించక ఒబామాపై విరుచుకుపడటం బిజెపి ద్వంద్వనీతికి అద్దం పడుతుంది. కొంత కాలం కిందట బిబిసి ఆనాటి గుజరాత్ పరిస్థితిపై డాక్యుమెంటరీ ప్రసారం చేసినప్పుడు కూడా మోడీ సర్కార్ ఇలాగే దాడి చేసింది. దానిపై నిషేధం విధించి మనకు ప్రజాస్వామ్యం, పత్రికా స్వేచ్ఛ పట్ల గౌరవం లేదని చాటుకుంది. ఎన్‌డి టి.వి, వైర్ వంటి వాటితో సహా మీడియా సంస్థలపై ఎలా ఒత్తిడి సాగిందీ అందరికీ తెలుసు. అది ముదిరి ఇప్పుడు అంతర్జాతీయ స్థాయికి చేరిందన్నమాట. రాహుల్ గాంధీ లేక గతంలో మన్మోహన్ సింగ్ వంటి వారు విదేశాల్లో ఏదో మాట్లాడితే దేశ ప్రతిష్ఠ దెబ్బ తిని పోయిందని గగ్గోలు పెట్టిన ఈ దేశభక్తులు విశ్వగురువులమంటూనే వికృత వివాదాలు ఎలా పెంచుతున్నదీ దేశంలో తమ నడవడి ద్వారా ప్రతిష్టను దెబ్బ తీస్తున్నదీ దాచిపెట్టాలని చూస్తున్నారు. కానీ వారెన్ని తంటాలు పడినా ప్రజాస్వామ్య ప్రమాణాలు ఘోరంగా దెబ్బ తింటున్నాయని ప్రపంచం గమనిస్తున్నదని ఈ సందర్భాలు స్పష్టం చేస్తున్నాయి. పిల్లి కళ్లు మూసుకుని పాలు తాగినట్టు కపట నాటకమాడుతున్న మోడీ తదితరులు ఇప్పటికైనా ఈ అప్రజాస్వామిక పోకడలు విరమించితే దేశానికి శ్రేయస్కరం. నిర్మలా సీతారామన్ విమర్శ చేసేవరకూ ఒబామా వ్యవహారం పెద్దగా ప్రచారమివ్వమని మోడీ అనుకూల బడా మీడియాకు కూడా ఇది గుణపాఠమే.

# ఫ్లై ఓవర్ పై ఏర్పడ్డ గుంతలకు మరమ్మత్తులు



బోనకల్ జులై 04 ప్రజాపాలన ప్రతినిధి : మండల కేంద్రంలోని రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై రెండు పిల్లర్ల మధ్య గుంత ఏర్పడి ఇనుప సువ్వలు బయటకు రావడంతో నిత్యం అటుగా ప్రయాణించే వాహన దారులు పలు ప్రమాదాలు గురవుతున్నారు. ఆర్ అండ్ బి అధికారులుకు మరమ్మతులు విషయమే సమాచారం ఇవ్వడం జరిగిందని కానీ ప్రస్తుత పరిస్థితులు కొరకు నిధులు మంజూరు అయ్యేసరికి చాలా ఆలస్యం అవుతుందని అధికారులు చెప్పడంతో బోనకల్ గ్రామానికి చెందిన మాజీ జడ్పిటిసి బానోతు కొండ సొంత ఖర్చులతో మంగళవారం గుంతకు మరమ్మతులు చేయించడం జరిగినది. ఈ సందర్భంగా బానోతు కొండా మాట్లాడుతూ.. రైల్వే ఓవర్ బ్రిడ్జి పై ఏర్పడిన గుంత వలన ప్రతిరోజు వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని , ఎంతోమంది ప్రయాణికులు కింద పడి తీవ్రమైన గాయాలైన సంఘటనలు ఉన్నాయని, ముందు ముందు ఎవరు ప్రాణాలు పోకూడదని సదఉద్దేశంతో మరమ్మతులు చేపట్టడం జరిగినదని, ఆర్ అండ్ బి శాఖ అధికారుల సలహా మేరకు వారి పర్యవేక్షణలో మరమ్మతులు చేపట్టడం జరిగిందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం తను ఎప్పుడు ముందుంటానని గతంలో కూడా కొండా అండ కార్యక్రమం ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించానని తెలిపారు. మరమ్మతులు చేపట్టిన బానోతు కొండ కు వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## రామంతాపూర్లో బిజెపి శ్రేణుల బైక్ ర్యాలీ



మేడిపల్లి, జులై 4 (ప్రజాపాలన ప్రతినిధి):భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 9 సంవత్సరాల సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమం పూర్తి చేసుకున్న సందర్భంగా తీసుకున్న కార్యక్రమాలలో ( మేర బూత్ సబ్సే మజ్బూత్) దేశంలోని ప్రతి రాష్ట్రంలోని అన్ని బూతులలో నా బూతు పటిష్టమైనది అనే కార్యక్రమాన్ని రామంతపూర్ డివిజన్లో గత వారం రోజుల నుండి జరుగుతున్న కార్యక్రమాలు రామంతపూర్ డివిజన్ కు విస్తారకుగా విచ్చేసినటువంటి కేరళ శౌర్నూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్ కే. ప్రసాద్ మరియు రామంతాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకట్రావు ఆధ్వర్యంలో బూతును పటిష్ట పరిచే కార్యక్రమంలో భాగంగా జరుగుతున్నటువంటి కార్యక్రమం ముగింపు సందర్భంగా రామంతాపూర్ డివిజన్లో 100 బైకులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు, ఉప్పల్ అసెంబ్లీ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు సీనియర్ నాయకులు ముత్తినేని జగదీష్ డివిజన్లోని 15 మంది శక్తి కేంద్రం ఇన్చార్జులు, 45 మంది బూతు అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు, మహిళా సోదరీమణులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేటి యువ సమ్మేళన సభను జయప్రదం చేయండి

**బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి)**



ఇబ్రహింపట్నం జూలై తేది 4 ప్రజాపాలన:భవిష్యత్తు నవ శకానికి నాంది ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యువ సమ్మేళనం. పేద, బడుగు, బలహీన వర్గాల యువత కి వారధి,యువత కి ఉత్తేజం ఈ యువ సమ్మేళనమని టిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి అన్నారు. విద్యార్థి,నిరుద్యోగ యువత భవితకు, శ్రామిక,కర్షక,కార్మికుల భరోసా అని, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రగతి నివేదన యాత్రతో ప్రతి అడుగు శుభ సూచకంసృష్టించిందన్నారు. ఇబ్రహీంపట్నంలో నియోజకవర్గ యువ సమ్మేళనంనేడు మధ్యాహ్నం 3:00 గంటలకు ఇబ్రహీంపట్నం టౌన్ అంబేద్కర్ చౌరస్తాలో జరిగే యువ సమ్మేళనానికి ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంచి రెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి( బంటి) కోరారు.

## కారు బైక్ ఢీ ముగ్గురు మృతి



ఇబ్రహింపట్నం జూలై తేది 4 ప్రజాపాలన ప్రతినిధి : రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోలు సమీపంలో కారు, బైక్ ఢీ కొని ముగ్గురు మృతి, మృతులు నగరానికి చెందిన వనస్థలిపురం వాసులుగా గుర్తింపు, మృతి చెందిన వారందరూ ఇబ్రహీంపట్నం భారత్ ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థులుగా గుర్తించారు. ప్రమాదంలో మృతి చెందిన ముగ్గురు భాను ప్రసాద్, నారాయణరెడ్డి, నవీన్ గా గుర్తించారు. ప్రమాదానికి కారణం అది వేగమేనని తెలుస్తోంది. విషయం తెలుసుకున్న ఇబ్రహీంపట్నం పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలకు పంచనామ నిర్వహించి ఇబ్రహీంపట్నం మార్చురీకి తరలించామని ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ తెలిపారు.

# సైదాపూర్‌లో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి



సైదాపూర్ ప్రజా పాలన జూలై 4 సైదాపూర్ మండలంలోని అనేక గ్రామాల్లో సమస్యలు కోకొల్లలుగా ఉన్నాయని,సమస్యలను అధ్యయనం చేసిన తర్వాత వాటి పరిష్కారానికి ఉద్యమిస్తామని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పేర్కొన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు మంగళవారం సైదాపూర్ మండలం లోని వివిధ గ్రామాల్లో చాడ వెంకటరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, భూ సమస్యలు, ఇండ్లు, ఇండ్లస్థలాలు, రేషన్ కార్డులు,57 సంవత్సరాల వారికి పెన్షన్లు రావడం లేదని,ఇ జి ఎస్ పథకం లో కూలీలకు వందా యాభై లోపు వస్తుందని, ఎండలు మండుతున్నాయని సరైన వసతులు లేవని ఇలాంటి అనేక సమస్యలు ఉన్నాయని గ్రామాల్లో,వాడల్లో పర్యటిస్తున్న క్రమంలో దుద్దెనపల్లి గ్రామంలో ఎస్.సి కాలనీ లో బోర్ వెల్ చెడిపోయిందని మిషన్ భగీరథ నీళు కలుషితమై బురద నీరు వస్తున్నట్లు తీవ్రమైన ఆవేదన తెలిపారని,వృత్తి సంఘాల అనేక మంది పేదలు తమ సమస్యలు విన్నవించుకుంటున్నారని, మరోవైపు వర్షాలు కురవక పోవడం వల్ల రైతులు పెట్టుబడులు పెట్టి విత్తనాలు పెడితే అవి మొలకెత్తలేదని మా బ్రతుకుల పరిస్థితి ఏంటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని,వారు తీవ్ర నిరాశ నిస్పృహల్లో ఉన్నారని అన్నారు ఏక్లాస్ పూర్, సోమారం,వెన్నంపల్లి, బూడిదపల్లి, కుర్మపల్లి,లస్మన్నపల్లి ప్రజలు విన్నవించే సమస్యలను అధ్యయనం చేసి తర్వాత అధికారులకు, ప్రభుత్వానికి తెలియజేసేందుకు ప్రజల చేత, ప్రజల కొరకు సమస్యల పరిష్కారానికై ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని చాడ వెంకటరెడ్డి తెలిపారులికేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిత్యం వంటగ్యాస్ ధరలు పెంచుతూ సామాన్యుల నడ్డి విరుస్తుందని,నిత్యావసర వస్తువుల ధరలు,వంట నూనెల ధరలు ఆకాశానికి అంటుతున్నాయని గ్రామాల్లో ప్రజలు కొనలేని పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని,పేదల కోసం పని చేసేది కమ్యూనిస్టు పార్టీ అని,నాడు దొరలను ఎదిరించిందని,నైజాం ను గద్దె దించిందని తిరిగి కమ్యూనిస్టు పార్టీయే పేదల గురించి,కష్టజీవుల గురించి ఆలోచించేది అని అనేక మంది పెద్ద మనుషులు తెలుపుతున్నారని,సమస్యలు అనేకం ఉన్నాయని వాటిని పరిష్కరించే వారు కరువయ్యారని అందుకే కమ్యూనిస్టుల అవసరం ఎంతైనా ఉందని చాడ వెంకటరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్,బత్తుల బాబు,గూడెం లక్ష్మీ,సైదాపూర్ మండల సీపీఐ నాయకులు కంది రవీందర్ రెడ్డి,దోనికేన అనిల్, వొడ్నాల వెంకటేష్,జడల రాజేశం,నలువాల రవీందర్,ఒజ్జ కొమురయ్య, కొమ్ముల సమ్మయ్య, భాషవేని శ్రీనివాస్, బొల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెబాటలో గ్రామ పంచాయతీ కార్మికులు..




మంచిర్యాల బ్యూరో, జూలై 03, ప్రజాపాలన: తమ న్యాయమైన డిమాండ్ లో సాధన కోసం గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె బాట పట్టడానికి సిద్ధమయ్యారు. తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ కు సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జూలై 06 తేదీన జరిగే గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె కు సంబంధించిన నోటీసును జిల్లా కలెక్టర్ కు, జిల్లా డిపిఓ గారికి ఇవ్వడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదని తెలిపారు. జీవో నెంబర్ 58 ప్రకారం మల్టీపర్పస్ ద్వారా కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని అన్నారు. కార్మికులకి ప్రభుత్వం ఇవ్వాల్సిన సబ్బులు,నూనె, బట్టలు, చెప్పులు, బెల్లం ఇప్పటివరకు ఇచ్చిన దాఖలాలు లేవని , గ్రామ సర్పంచులు, ఉపసర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామపంచాయతీ కార్మికులను వారి యొక్క సొంత పనులకు వాడుకుంటున్నారని ఆరోపించారు. సొంత పనులు చేయకపోతే విధుల్లో నుంచి తొలగిస్తామని బెదిరిస్తూ, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. కార్మికులు చనిపోతే కూడా ప్రభుత్వం పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవలికాలంలో బెల్లంపల్లి మండలంలోని చిన్నభూద గ్రామ పంచాయతీలో కొండా ప్రశాంత్ కార్మికుడు విధుల్లో విద్యుత్ షాక్ తో మరణించడం జరిగిందని తెలిపారు. విధుల్లో మరణించిన ప్రశాంత్ కుటుంబానికి 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు దాసరి సురేష్ (సీఐటీయు ) జిల్లా అధ్యక్షులు, రాజలింగు, లచ్చన్న (సీఐటీయు), కొండగొర్ల శ్రీనివాస్ (టిజికెబియు) జిల్లా అధ్యక్షులు, ఇప్ప వెంకటేష్ జిల్లా కార్యదర్శి,తోట వెంకటేష్ (టిజికెబియు) జిల్లా ఉపాధ్యక్షులు, మల్లికార్జున, మల్లేష్, మల్లగౌడ్, రాజేష్.

## పోడు పట్టాల పంపిణీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు: జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల బ్యూరో, జూలై 04, ప్రజాపాలన : జిల్లాలో అర్హులైన గిరిజన లబ్దిదారులకు పోడు పట్టాల పంపిణీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని కాసిపేట మండలంలో ఏర్పాటు చేసిన పోడు పట్టాల పంపిణీ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ పి. గౌతమి, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య, బెల్లంపల్లి ఆర్.డి.ఓ. శ్యామలాదేవితో కలిసి హాజరై పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత ఏండ్లుగా అటవీ భూములను చదును చేసి సాగు చేసుకుంటున్న అర్హులైన గిరిజన లబ్దిదారులకు ఆర్.ఓ.ఎఫ్.ఆర్. చట్టం ప్రకారం ప్రభుత్వ ఆదేశాల మేరకు పోడు పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జూన్ 30న కొమురంభీం ఆసిఫాబాద్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు లాంఛనంగా పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. జిల్లాలో 2 వేల 403 మంది అర్హులైన గిరిజన లబ్దిదారులకు 5 వేల 400 ఎకరాల సంబంధిత పోడు పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందని, ఇందులో బెల్లంపల్లి నియోజకవర్గంలోనే 1 వేల 396 మందికి 3 వేల 300 ఎకరాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలలో గుర్తించి లబ్దిదారులకు పట్టాల పంపిణీ కార్యక్రమం త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పోడు పట్టాలు పొందిన రైతుల బ్యాంక్ ఖాతాల వివరాలు సేకరించి వానాకాలం సంబంధించి రైతుబంధు డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఒకే రకమైన పంట పండించకుండా పంట మార్పిడి చేస్తూ సాగు చేయాలని, వరిధాన్యం ఎక్కువగా సాగు చేయడంతో వర్షాకాలంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, పంట మార్పు చేసి కూరగాయలు, పత్తి ఇతర ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేలా రైతులకు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువుని తలపిస్తున్న రహదారి



శంకరపట్నం జూలై 04 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండల కేంద్రం కేశవపట్నంలో రహదారికి ఇరువైపులా అస్తవ్యస్తంగా డ్రైనేజీ నిర్మించడంతో వ్యాపార కేంద్రమైన కేశవపట్నంలో మంగళవారం కురిసిన వర్షానికి భవనాలపై నుండి పడిన నీరు ఎటుపోక జాతీయ రహదారి కిరువైపులా ప్రవహించి పెట్రోల్ పంపు సమీపంలోని చిన్నపాటి లోతట్టు ప్రాంతంలో నీరు నిలువ అయి కుంటని తలపించింది. ఇధి కరీంనగర్ వరంగల్ కు ప్రధాన రహదారి కావటంతో వాహనదారుల ప్రయాణానికి తీవ్ర ఇబ్బంది కలిగింది. పక్కా ప్రణాళిక లేకుండా అస్తవ్యస్తంగా నిర్మించిన డ్రైనేజీల వల్లనే వర్షపు నీరు రోడ్డుపైకి చేరి నిలువ అవుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇలా చిన్నపాటి వర్షానికి రోడ్డుపైకి నీరు చేరి చెరువుని తలపిస్తుండడంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారని, ఇకనైనా మునుముందు కురిసే వర్షాలతో రహదారిపైకి నీరు చేరకుండా తగిన చర్యలను వెంటనే చేపట్టవలసిందిగా గ్రామపంచాయతీ కార్యదర్శి, పాలకవర్గాన్ని ప్రజలు కోరుతున్నారు.

## తెలంగాణ స్వయంపాలనకు ఊపిరి పోసిన బహుజనుడు

**దొడ్డి కొమరయ్యకు ఇవే మా ఘనమైన నివాళులు.**



చేవెళ్ల జులై 4 (ప్రజాపాలన):- చేవెళ్ల మండల కేంద్రంలో దొడ్డి కొమరయ్య 76వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య కురుమ సంఘాల నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ సాయుధ పోరట ఉద్యమ స్ఫూర్తిదాత దొడ్డి దొడ్డి కొమురయ్య అని,భూమికోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు శ్రీ దొడ్డి కొమురయ్య అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి ఊపిరి వదిన తొలి అమరుడని దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తిని చిరస్మనీయమని తెలంగాణ ప్రాంతంలో దొరల కడీల పాలలను వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలు అర్పించిన తొలి బహుజన వీరుడని వీరి పోరాట స్ఫూర్తి ఉస్మానియమని అన్నారు. అత్యంత వెనుకబడిన గొల్ల కురుమ కులంలో పుట్టి భూస్వామ్య దొరల అహంకార దోపిడి పాలనపై అలుపెరుగని పోరాటం చేసి అమరులయ్యారని తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన తొలి బహుజనుడని వీరి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి బహుజనుడు తెలంగాణ మహోత్తమ త్యాగాలను భవిష్యత్ తరాలకు అమరుల చరిత్రను నిత్యం స్మరిస్తూ వారి అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయలక్ష్మి రామారెడ్డి సర్పంచ్ బండారి శైలజ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ కురుమ సంఘం అసరా వెంకటేశం గ్రామాల సంఘాల నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య వర్ధంతి



చేవెళ్ల జులై 4 (ప్రజాపాలన):తెలంగాణ సమాజంలో పోరాట స్ఫూర్తిని రగిలించి నిజం దురాగతాలకు దొరల అరాచకాలకు వ్యతిరేకంగా బీకర సాయుధ పోరాటంలో తెలంగాణ గడ్డపై ఒరిగిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

## జలమయమైన దర్మారంలోని ఇల్లు



శంకరపట్నం జూలై 04 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో మంగళవారం కురిసిన వర్షానికి డ్రైనేజీ నీరు తొడవడంతో ఎస్సీ కాలనీకి చెందిన దేవునూరి కుమార్ నివసిస్తున్న ఇంటిలోనికి నీరు చేరి చెరువును తలపించింది. దాంతో ఇంటిలోని సామాగ్రి తడిసి పనికిరాకుండా పోయాయని విలపిస్తున్నారు. ప్రస్తుతం తన కుటుంబం దిక్కుతోచని పరిస్థితిలో పడిపోయిందని అయన అన్నారు. తన ఇంటి పక్కన గల మురికి కాల్వలో నీరు నిండి బయటకు వెళ్లే వీలు లేకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని ఆయన చెప్పారు. దీనిపై అధికారులు, గ్రామ సర్పంచ్ స్పందించి తగిన చర్యలు తీసుకుని వారికి న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

# నల్గోండలో వారసులొస్తున్నారు

నల్గోండ, జూలై 4, :దీపం ఉండగానే ఇంటిని చక్క పెట్టు కోవాలని పెద్దలు చెబుతుంటారు. అయితే ఆ నానుడిని నల్లగొండ జిల్లా నేతలు ఆచరణలో పెట్టి చూపిస్తున్నారు. తమ రాజకీయ వారసులను వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా అరంగ్రేటం చేసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ ముఖ్య నేతలు గ్రౌండ్ సిద్ధం చేసుకుంటున్నారు. తనయుల పొలిటికల్ ఎంట్రీకి నేతలు తంటాలు పడుతున్నారు. రాజకీయాల్లో తల పండిన ఈ నేతలు..కొడుకులను రాజకీయ నేతలుగా తీర్చిదిద్దే పనిలోపడ్డారు. వచ్చే ఎన్నికలే లక్ష్యంగా ఈ దిగ్గజాలు వ్యూహరచన చేస్తున్నారు.తెలంగాణ రాజకీయాల్లో దిగ్గజ నాయకుడు.. తల పండిన నేత..ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్రంలోనే అత్యధిక కాలం మంత్రిగా పనిచేసిన ఘన చరిత్ర కలిగిన నేత అతను. ఆ నేత తనయుల పొలిటికల్ ఎంట్రీకి తహతహలాడుతున్నాడు. ఆయన ఎవరో కాదు సీఎల్పీ మాజీ నేత, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కె.జానారెడ్డి. వయో భారంతో పొలిటికల్ రిటైర్మెంట్ తీసుకుంటున్న జానారెడ్డి..తన కొడుకులు రఘువీర్, జయవీర్ రెడ్డిల పొలిటికల్ ఎంట్రీకి రంగం సిద్ధం చేశాడు. జనారెడ్డి ఎన్నికల్లో వారసులే కీరోల్ పోషించారు. ఇద్దరూ వారసులను నాగార్జున సాగర్, మిర్యాలగూడలో ఇప్పటికే ప్రజల్లోకి వెళ్లి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారు. కొత్తగా రాజకీయాల్లోకి అడుగు పెడుతున్న జయవీర్ వచ్చే ఎన్నికల్లో తండ్రి స్థానంలో సాగర్ బరిలో దిగనున్నారు. నాగార్జున సాగర్ లో జైవీర్ రెడ్డి 'బ్రింక్ బ్యాక్ కాంగ్రెస్' పేరుతో గిరిజన చైతన్య యాత్ర చేశారు. తన తండ్రి హయాంలో జరిగిన అభివృద్ధిని వివరించి ప్రయత్నం చేస్తున్నారు.మిర్యాలగూడలో పోటీకి సిద్ధమైన పెద్ద కొడుకు రఘువీర్ రెడ్డి కొద్దిరోజుల కింద స్థానికంగా ఇంటిని కొన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంపై జానా రెడ్డికి మంచి పట్టు ఉంది. మిర్యాలగూడలో రఘువీర్ రాజకీయ భవిష్యత్తు కోసం ఇప్పటికే అనుచర గణంతో జానారెడ్డి ప్రత్యేక సమావేశాలు కూడా నిర్వహించారు. మిర్యాల గూడనుంచి రఘువీర్ ఎన్నికల కార్యాచరణ మొదలు పెట్టారు. జానారెడ్డి కుమారులకు పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డితో మంచి సంబంధాలు కలిగి ఉండటం రాజకీయంగా మరింత బలాన్ని సమకూర్చింది. అయితే వచ్చే ఎన్నికల్లో కొడుకుల ఇద్దరికీ టికెట్లు కోసం జానారెడ్డి తంటాలు పడుతున్నారు. కొడుకుల పొలిటికల్ ఎంట్రీ టికెట్ల కోసం జానా రెడ్డి సర్వశక్తులు వడ్డుతున్నారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మరో సీనియర్ నేత శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు అమిత్ రెడ్డి పొలిటికల్ ఎంట్రీ కి రంగం సిద్ధం చేశారు. ఇప్పటికే తన తాత గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ పేరుతో నల్గొండ, మునుగోడు నియోజకవర్గాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తన చిరకాల వాంఛ మంత్రి పదవి చేపట్టని గుత్తా సుఖేందర్ రెడ్డి.. తన కొడుకును ఎమ్మెల్యేగా శాసనసభకు పంపాలని ప్రయత్నిస్తున్నారు. గుత్తా కుమారుడు అమిత్ రెడ్డికి టికెట్ ఇంకా కన్ఫర్మ్ కాకపోయినప్పటికీ మునుగోడు, నల్లగొండల్లో అమిత్ ఎంట్రీ రాజకీయ వేడీ పుట్టిస్తోంది. గుత్తాకు మునుగోడు, నల్లగొండ నియోజక వర్గాలతో ఉన్న సత్సంబంధాల దృష్ట్యా అమిత్ వచ్చే ఎన్నికల్లో వాటిలో ఏదో ఒక నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. సిట్టింగ్ ఎమ్మెల్యేను మార్చాల్సి వస్తే నెక్స్ట్ చాన్స్ అమిత్ దక్కేలా గుత్తా సుఖేందర్రెడ్డి ప్రయత్నిస్తున్నారట. ఏదో ఒక స్థానంలో తన కొడుకుకు టికెట్ లభించేలా తన రాజకీయ అనుభవానికి గుత్తా పదును పెడుతున్నారట.మొత్తానికి వారసుల పొలిటికల్ ఎంట్రీ కోసం తండ్రులు తంటాలు పడుతున్నారు. వయోభారం మీద పడుతున్న నేపథ్యంలో ఈ రాజకీయ దిగ్గజాలకు కొడుకుల రాజకీయ భవితవ్యంపై బెంగ పెట్టుకున్నారట. కాలం కలిసి వచ్చి శాసనసభలో తనయులు అడుగు పెట్టాలన్న వీరి కోరిక నెరవేతుందో లేదో వేచి చూడాలి.

# అవివాహితులకు ఫించన్లు

ఛండీఘడ్, జూలై 4, :వృద్ధాప్య పింఛన్ మాదిరి అవివాహితులకు కూడా పింఛన్ ఇవ్వనున్నట్లు హర్యాణా ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ విషయాన్ని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ఆదివారం (జులై 2) స్వయంగా ప్రకటించారు. కర్నాల్‌లోని కలంపుర గ్రామంలో జరిగిన 'జన్ సంవాద్' కార్యక్రమంలో ఖట్టర్ మాట్లాడుతూ.. 45 నుంచి 60 ఏళ్ల వయస్సు కలిగిన అవివాహిత పురుషులు, మహిళలకు నెలవారీ పింఛన్ పథకాన్ని ప్రవేశపెట్టే దిశగా అడుగులు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పథకానికి సంబంధించి మరో నెల రోజుల్లోపు అందుబాలోకి తీసుకువస్తామని ఆయన అన్నారు.జన్ సంవాద్ కార్యక్రమంలో పాల్గొన్న 60 ఏళ్ల అవివాహిత వ్యక్తి తాను పింఛన్ దరఖాస్తు విషయంలో సమస్యలు ఎదుర్కొంటున్నట్లు సీఎం ఖట్టర్‌కు విన్నవించాడు. దీనిపై సీఎం స్పందిస్తూ అవివాహితుల కోసం తమ ప్రభుత్వం పింఛన్ పథకాన్ని తీసుకువస్తున్నట్లు సీఎం ఖట్టర్ ఈ మేరకు తెలిపారు. ఐతే ఈ పథకం కింద ఎంత ఫించన్‌గా ఇస్తామనే విషయాన్ని మాత్రం ఆయన వెల్లడించలేదు. ప్రస్తుతం హర్యాణా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. మరోవైపు వృద్ధాప్య పింఛన్ కూడా వచ్చే ఆరు నెలల్లో రూ.3000కు పెంచనున్నట్లు సీఎం స్పష్టం చేశారు.

# రాహుల్ సూచనతో అఖిలేష్ భేటీ...?



హైదరాబాద్, జూలై 4,:అసలేం జరుగుతోంది ? సడన్‌గా అఖిలేశ్ యాదవ్ హైదరాబాద్ సిటీకి రావడం, ముఖ్యమంత్రి కేసీఆర్‌తో భేటీ అవడంతో మొదలైన ప్రశ్న ఇది. మొన్నటికి మొన్న బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన విపక్షాల భేటీ తర్వాత కేసీఆర్ పార్టీని ఆ కూటమిలోకి రానీయం అన్నారంతా. అందుకు కారణం కాంగ్రెస్ పార్టీనేనని ఈజీగా చెప్పవచ్చు. ఆ తర్వాత తెలంగాణకు వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ? భారత రాష్ట్ర సమితిని బీజేపీ బీ టీమ్ అన్నారు. తెలంగాణలో బీజేపీ బీ టీమ్‌ని ఓడిస్తామని కూడా కుండబద్దలు కొట్టారు. కానీ రాహుల్ వచ్చి వెళ్ళిన మర్నాడే విపక్ష కూటమిలో యాక్టివ్‌గా వున్న సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు, యుపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ అనూహ్యంగా హైదరాబాద్‌లో ల్యాండయ్యారు. వచ్చీ రా?గానే ప్రగతి భవన్‌కు వెళ్ళి కేసీఆర్‌తో లంచ్ భేటీ అయ్యారు. కేసీఆర్‌తో భేటీ కంటే ముందే ఆయన ఓ హింటిచ్చారు. తమ లాగానే కేసీఆర్ బీజే?పీ మీద పోరాడుతున్నారని, ఆయనతో కలిసి మోదీని గద్దె దింపుతామని ఆయన అన్నారు. మరి పాట్నా భేటీ తర్వాత మీడియా మీట్‌లో అందరితోపాటు అఖిలేశ్ కూడా వున్నారు. బీఆర్ఎస్, వైసీపీలను పాట్నా భేటీకి ఎందుకు ఆహ్వానించలేదని అడిగితే ఆ రెండు పార్టీలను విశ్వసించలేమన్నారు. కాంగ్రెస్ స్టాండ్‌తోపాటే 17 పార్టీలు అన్న సంకేతమిచ్చారు. కాంగ్రెస్ నేతలైతే ప్రస్తుతానికి అదే స్టాండ్ మీదున్నారు. అందుక్కారణం తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలేనన్నది ఏ మాత్రం రాజకీయ పరిజ్ఞానం వున్నవారిని అడిగినా చెబుతారు. మరి అఖిలేశ్, కేసీఆర్ భేటీ దేనికి ?పాట్నా భేటీలో యాక్టివ్‌గా వున్న మరాఠా యోధుడు, ఎన్సీపీ వ్యవస్థాపకుడు శరద్ పవార్ ఇపుడు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. మహారాష్ట్రలో జరిగిన రాజకీయపరమైన మార్పులు ఆయన అనుమతితో జరిగాయా ? లేక ఆయన్ను పక్కన పెట్టి ఎన్సీపీ నేతలే చక్రం తిప్పారా అన్నది ఇదమిత్తంగా తేలనప్పటికి.. ఇపుడు విపక్షాల కూటమిలో శరద్ పవార్ రోల్ తాత్కాలికంగానైనా ముగిసినట్లే భావించాలి. జులై 17, 18 తేదీలలో బెంగళూరు వేదికగా విపక్షాల రెండో భేటీ జరగబోతోంది. మొదటి భేటీలో పాల్గొన్న పార్టీలలో రెండు పార్టీలు ఈ భేటీకి హాజరయ్యే అంశం ఇపుడు సందేహంలో పడింది. నిజానికి మొదటి భేటీలో ఢిల్లీ ఆర్డినెన్సుకు మద్దతు కూడగట్టేందుకు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రయత్నించింది. మిగిలిన పార్టీలు మద్దతుకు ముందుకు వచ్చినా కాంగ్రెస్ పార్టీ ఎటూ తేల్చలేదు. ఎందుకంటే ఆమ్ ఆద్మీ పార్టీ అధికారంలో వున్న ఢిల్లీ, పంజాబ్‌లలో తమను దారుణంగా దెబ్బకొట్టిన అరవింద్ కేజ్రీవాల్‌పై కాంగ్రెస్ అగ్రనేతలు గుర్రుగా వుండడమే అందుకు కారణం. ఢిల్లీ ఆర్డినెన్సుపై కాంగ్రెస్ పార్టీ మద్దతివ్వకపోవడంతో పాట్నా భేటీ అనంతరం జరిగిన మీడియా మీట్‌లో కేజ్రీవాల్ పాల్గొనకుండానే వెళ్ళిపోయారు. అనాటి నుంచి కేజ్రీవాల్ విపక్షాల కొత్త కూటమికి దూరంగానే వున్నారు. ఈక్రమంలో బెంగళూరు భేటీకి ఆమ్ ఆద్మీ పార్టీ గైర్హాజరయ్యే అవకాశాలే ఎక్కువ.మహారాష్ట్రలో జులై 2 నాటి రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఎన్సీపీకి చెందిన మెజారిటీ వర్గం ఇపుడు ఎన్డీయే కూటమికి దగ్గరయ్యింది. ఏకంగా బీజేపీ, శివసేనతో కలిసి మహారాష్ట్రలో అధికార కూటమిలో కొనసాగుతోంది. ఇపుడు శరద్ పవార్ దగ్గర ఎన్సీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎందరున్నారంటే కచ్చితంగా చెప్పలేని పరిస్థితి. తన సొంతింటినే కాపాడుకోలేని శరద్ పవార్ బెంగళూరు భేటీకి హాజరవడం సందేహమే. ఈ లెక్కన పాట్నా భేటీలో మొత్తం పదిహేడు పార్టీలుంటే.. బెంగళూరుకు వచ్చేసరికి అది 15కో లేక బీజేపీ బీహార్ ఆపరేషన్ కూడా పూర్తయితే 14కో పడిపోయే అవకాశాలున్నాయి. మహారాష్ట్ర మాదిరిగానే బీహార్‌లో నితీశ్ పార్టీని నిట్టనిలువునా చీల్చేందుకు భారతీయ జనతా పార్టీ ఆపరేషన్ ప్రారంభించినట్లు కథనాలు వస్తున్నాయి. బీజేపీ వ్యూహం వర్కౌట్ అయితే, పదిహేను రోజుల్లో పరిస్థితి మారిపోవచ్చు. నితీశ్ పార్టీ నుంచి పెద్ద ఎత్తున ఎమ్మెల్యేలు చీలిపోయి వేరు కుంపటి పెట్టుకుని బీజేపీ మద్దతుతో అక్కడ అధికారం చేపడితే నైతికంగా నితీశ్ కుమార్‌కు భారీ దెబ్బ తగలొచ్చు. అదే జరిగితే ఇప్పటి దాకా విపక్షాలను ఒక జట్టుగా చేరుస్తున్న నితీశ్ ఆ రోల్‌లో కొనసాగలేరు. బహుశా ఈ పరిణామాలను ఊహించినందు వల్లనే విపక్షాల రెండో భేటీ నిర్వహణ బాధ్యతలను కాంగ్రెస్ అధినాయకత్వం చేపట్టింది.ఇలాంటి కీలకతరుణంలో అఖిలేశ్ యాదవ్ హైదరాబాద్ వచ్చి కేసీఆర్‌ని కల్వడం దేనికి ? ఇది లోతుగా ఆలోచిస్తే గానీ తేలని అంశం. ఓ వ్యూహం ప్రకారం చూస్తే కేసీఆర్, కాంగ్రెస్ పార్టీలు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల దాకా ఓ పంథాలోను, ఆ తర్వాత ఫలితాలను బట్టి మరో పంథాను ఎంచుకోవచ్చు. కేసీఆర్ తెలంగాణలో మూడోసారి కూడా సొంతంగా అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీకి దూరంగానే వుంటారు. సార్వత్రిక ఎన్నికల దాకా బీజేపీతో అంటీముట్టనట్లుంటారు. ఒకవేళ తెలంగాణలో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు పోలరైజ్ అయి, కాంగ్రెస్ పార్టీకి గంపగుత్తగా పడితే మాత్రం పరిస్థితి వేరుగా వుంటుంది. ఏ పార్టీకి మెజారిటీ రాకపోతే మాత్రం కాంగ్రెస్, కేసీఆర్ కలిసి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేయవచ్చు. ఇదంతా ఊహాజనితంగా అనిపించినా రాజకీయాల్లో ఏమైనా జరగొచ్చన్నది గుర్తు పెట్టుకోవాల్సిందే. బీజేపీనే ప్రధాన ప్రత్యర్థిగా కాంగ్రెస్, కేసీఆర్ భావిస్తే మాత్రం తెలంగాణ ఎన్నికల తర్వాత రెండు పార్టీలు కలిసి పని చేయడం ఖాయం. బహుశా ఆ ముందస్తు వ్యూహంతోనే కాంగ్రెస్ దూతగా అఖిలేశ్ హైదరాబాద్ పర్యటనకు వచ్చి వుంటారన్నది రాజకీయ విశ్లేషకుల అంఛనా.

# కమలానికి కలిసి రాని తెలుగు రాష్ట్రాలు

ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా ఆవిర్భవించిన బీజేపీ తెలుగు రాష్ట్రాల్లో మాత్రం ఎదుగుబొదుగూ లేకుండా ఎదురీదుతోంది. దశబ్దాలుగా తెలుగునాట బీజేపీది ఇదే పరిస్థితి..' ప్రపంచంలోనే తమది అతిపెద్ద పార్టీ అని కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా దేశంలో ఎక్కడకెళ్లినా, సభల్లో ఫీ?ంకరిస్తుంటారు. సభ్యత్వాల విషయంలో చైనా కమ్యూనిస్టు పార్టీని కూడా అధిగమించామని అమిత్ షా 2015లో ప్రకటించారు. ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా ఆవిర్భవించిన బీజేపీ తెలుగు రాష్ట్రాల్లో మాత్రం ఎదుగుబొదుగూ లేకుండా ఎదురీదుతోంది. దశబ్దాలుగా తెలుగునాట బీజేపీది ఇదే పరిస్థితి. బీజేపీని ఒక శక్తిగా మార్చిన అటల్ బిహారి వాజ్‌పేయి, ఎల్.కే అడ్వాణీల నాయకత్వంలోనూ ఇలాగే జరిగింది. ఇప్పుడు మోదీ, అమిత్ షాల కాలంలోనూ తోక పార్టీగానే మిగిలిపోతోంది.బీజేపీని తెలుగు వాళ్లు దూరం పెడుతున్నారు? అనే ప్రశ్నకు పలు సమాధానాలు ఉన్నాయి. ఈ సమాధానాల సమాహారాన్ని అర్థం చేసుకోవాలంటే ఆర్.ఎస్.ఎస్. ప్రముఖుడి ఒకరి మాటలు గుర్తుకొస్తున్నాయి. ఆయన ఒక ప్రముఖ పాత్రికేయుడితో ముచ్చటిస్తూ 'ప్రయత్నిస్తే పాకిస్తాన్‌లో అయినా బీజేపీ గెలుస్తుంది. కానీ, తెలుగు రాష్ట్రాలో మాత్రం గెలవదు' అని బల్లగుద్ది చెప్పారు. ఇటీవల పరిస్థితులు చూస్తుంటే, ఆయన మాటను నిజం చేసే పనిలో బీజేపీ నాయకులు నిమగ్నమైనట్లు స్పష్టమైన సంకేతాలు కనిపిస్తున్నాయి.బీజేపీ దశబ్దాలుగా ఒక ప్రణాళిక ప్రకారం ఎదుగుతూ వచ్చిన పార్టీ. ఆర్.ఎస్.ఎస్ శిక్షణలో మూలాల నుంచి మంచి నాయకత్వాన్ని నిర్మించుకున్న పార్టీ. బలమైన వేర్లతో పార్టీని నిర్మించే బీజేపీ, తెలుగునాట దీనికి రివర్సుగా వేర్లను వదిలి అరువు నాయకులతో కొమ్మలను అంటుగడుతూ వస్తున్నది. అందుకే, గాలి గట్టిగా వచ్చినప్పుడల్లా పేకమేడలా కూలిపోతున్నది. గడిచిన నాలుగు దశాబ్దాల్లో ఒక్క మాస్ లీడర్ కూడా తెలుగు రాష్ట్రాల బీజేపీలో పుట్టకపోవడమే దీనికి నిదర్శనం.తెలుగు రాష్ట్రాల నుంచి ప్రస్తుతం బీజేపీ జాతీయ కార్యవర్గంలో ఉన్నవాళ్లలో అరువు నాయకులే ఎక్కువగా ఉన్నారు. ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్న చోట బీజేపీకి వరుసగా ఎదురుదెబ్బలు తగలడానికి ప్రధాన కారణం ప్రాంతీయంగా మాస్ లీడర్లు లేకపోవడమే అని గుర్తించిన పార్టీ అధిష్టానం ఇతర పార్టీల నుంచి నాయకులను చేర్చుకోవడానికి ప్లాన్ వేసింది. దీని కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా చేరికల కమిటీని నియమించి విస్తూపోయేలా చేసిందిఅంతేకాదు ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల్లో బీజేపీ బలహీనంగా ఉందని, ఈ మూడు జిల్లాల్లో ఎక్కడో ఒక చోట ఉప ఎన్నిక తీసుకొచ్చి గెలిపించుకుంటే పార్టీ బలపడుతుందని అమిత్ షాకి ఫీడ్ బ్యాక్ ఇచ్చే అసోసియేషన్ ఆఫ్ బిలియన్ మైండ్స్ సంస్థ నివేదిక ఇచ్చింది. దీనికనుగుణంగా అమిత్ షా, మునుగోడు ఉప ఎన్నికకు తెరలేపారు. మొదటి నుంచి అసలు రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేయడమే తప్పని, ఆయన ఓడిపోతాడని చిన్న పిల్లాడిని అడిగినా చెప్పారు. కానీ, అహంకారంతో ఉపఎన్నికకు వెళ్లి బొక్కబొర్లా పడ్డారు. దాంతో పెనంలో నుంచి పొయ్యిలో పడ్డట్టు తయారైంది బీజేపీ పరిస్థితి.అరువు నాయకుల ప్రయోగం పశ్చిమ బెంగాల్‌లో పనిచేయలేదు. తృణముల్ కాంగ్రెస్ నుంచి చేర్చుకున్న నాయకులకు జాతీయ పదవులు కట్టబెట్టినా, ఎన్నికల ఫలితాల తర్వాత వారంతా తిరిగి సొంత గూటికే చేరిపోయారు. కాంగ్రెస్ రక్తంతో నిండిపోయిన తెలుగు రాష్ట్రాల బీజేపీలోనూ ఇలాంటి పరిస్థితులే రిపీట్ అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఏపీలో పార్టీ అధ్యక్ష పదవి కట్టబెట్టినా కన్నా లక్ష్మీ నారాయణ టీడీపీలో చేరిపోయారు. తెలంగాణలో కాంగ్రెస్ బలం పుంజుకుంటున్న నేపథ్యంలో ఎన్నికల నాటికి ఈ అరువు నాయకుల్లో ఎంతమంది ఉంటారు? ఎందరు వెళ్లిపోతారు? అనే గుసగుసలు పార్టీలో వినపడుతున్నాయి.పార్టీలో దిశా నిర్దేశం చేసే సరైన నాయకుడు లేడు. పట్టుమని 60 సీట్లలో పోటీ చేయడానికి బలమైన అభ్యర్థులూ లేరు. అయినా వచ్చే ఎన్నికల్లో బీజేపీదే అధికారమని తెలంగాణ బీజేపీ నాయకులు పగటి కలలు కంటున్నారు. ఆర్ఎస్.ఎస్. ప్రముఖ సిద్ధాంతకర్త దత్తోపంత్ ఠేంగ్డే 1988లో నాగ్‌పూర్‌లో జరిగిన ఒక సమావేశంలో మాట్లాడుతూ... 'నాలో ఎన్నో అవగుణాలు ఉండొచ్చు. కానీ, రొమాంటిజమ్ మాత్రం లేదు.'' అన్నారు. ప్రస్తుత పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకత్వం ఆయన మాటల్ని అన్వయించుకుంటే, అధికారంలోకి వచ్చేశామనే రొమాంటిజం నుంచి బయటపడి వాస్తవాలకు దగ్గరగా ఆలోచిస్తారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ బీజేపీ నాయకత్వ మార్పుపై కొన్ని రోజులుగా మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఎన్నికల ముందు అధ్యక్షుల మార్పు వల్ల ఒరిగేదేం ఉండదు. ఇది కూడా చేతుల కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్టే. బండి సంజయ్ స్థానంలో కిషన్ రెడ్డికి అధ్యక్ష పదవి ఇస్తారని జోరుగా ప్రచారం సాగుతోంది. కిషన్ రెడ్డి 2010 నుంచి 2016 వరకు ఉమ్మడి రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా, ఆ తర్వాత తెలంగాణ అధ్యక్షుడిగా పని చేశారు. ఆయన నాయకత్వంలోనే 2014లో ఎన్నికలకు వెళ్లారు. ఆ ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ పొత్తుపెట్టుకుంటే, గెలిచిన సీట్లు 5 మాత్రమే. ఆయన పగ్గాలు చేపట్టిన ఆ ఆరేళ్లలో పార్టీ బలోపేతం చేసిన ఆనవాళ్లు ఏమీ లేవు. ఆ తర్వాత కూడా కిషన్ రెడ్డి ఒక మాస్ లీడర్‌గా ప్రొజెక్ట్ అయిన దాఖలాలు లేవు.పైగా, తెలంగాణ ఉద్యమ సమయంలో జేఏసీ పిలుపునిచ్చినా, తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయలేదనే అపవాదును కిషన్ రెడ్డి మోస్తున్నారు. కిషన్ రెడ్డి, బండారు దత్తాత్రేయా... ఈ ఇద్దరూ నరేంద్రమోదీ కేబినేట్‌లో మంత్రులుగా పని చేసినా... పార్టీని బలోపేతం చేయలేదని బీజేపీ నాయకులే పెదవి విరుస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మరోసారి ఆయన్ను అధ్యక్షుడిని చేస్తే, పాత నీరునే కొత్త సీసాలో నింపినట్టవుతుంది. మరోవైపు ఇక్కడ పార్టీ పరిస్థితులను చక్కదిద్దడం పులిమీద స్వారీ చేయడమే అని భావిస్తున్న కిషన్‌రెడ్డి పార్టీ అధ్యక్ష పదవి కంటే కేంద్ర మంత్రిగానే కొనసాగడానికి ఇష్టపడుతున్నారని ప్రచారం జరుగుతోంది.తొమ్మిదేళ్లలో తెలంగాణకుగానీ, ఏపీకీగానీ ఫలనా మేలు చేశామని బీజేపీ చెప్పే పరిస్థితుల్లో లేదు. చరిత్ర గుర్తు పెట్టుకునే ఒక్క మేలు కూడా ఈ రాష్ట్రాలలో తలపెట్టలేదు. విభజన హామీల విషయంలో ఆంధ్రాకు కాంగ్రెస్ కన్నా బీజేపీయే పెద్ద మోసం చేసిందని ఆంధ్రా ప్రజలు కోపంగా ఉన్నారు. అందుకే, బీజేపీ నోటాతో పోటీపడుతోంది. గల్లీలో కుస్తీ, ఢిల్లీలో దోస్తీ అన్నట్టుగా బీజేపీ ఇటు బీఆర్ఎస్, అటు వైఎస్సార్సీపీతో ఆడుతున్న డబుల్ గేమ్‌ను ప్రజలు అసహ్యించుకుంటున్నారు. 2018 ముందు కూడా బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అనే సందేశం ప్రజల్లోకి వెళ్లడంతో పోటీ చేసినా 119 సీట్లలో 110 సీట్లలో డిపాజిట్లు కోల్పోయి కేవలం ఒక్క ఎమ్మెల్యేతో సరిపెట్టుకుంది. ఏపీలో వైఎస్సార్ కాంగ్రెస్, బీజేపీ ఒక్కటే అనే భావన ఉండటం వల్లే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోయామని బీజేపీ నాయకుడు మాధవ్ బహిరంగంగానే ఒప్పుకున్నారు. మరోవైపు జనసేనతో మిత్రపక్షంగా ఉండి, రోడ్డు మ్యాప్ ఇస్తామని చెప్తూనే అటు అధికార వైఎస్సార్సీపీకి అన్ని విధాల సహాయ సహకారాలు అందించడం దేనికి సంకేతం? అందుకే ఆంధ్రాలో బీజేపీ నోటా కంటే వెనకపడిరది.

# భారత రత్నం రాం విలాస్ పాశ్వాన్

## నేడు పద్మభూషణ్ రాం విలాస్ పాశ్వాన్ జయంతి సందర్భంగా ఒక పరిచయం

ప్రపంచంలో ఏడవ అతిపెద్ద దేశం మనది. అనేక మతాలకు, సంస్కృతులకు నిలయం.ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా సంపద మానవ వనరులు మన దేశంలో ఉండడం గర్వకారణం.కానీ దురదృష్టవశాత్తు దేశంలో నివసించే మానవులందరికీ మాత్రం సరైన సమాన ప్రాధాన్యత లేదు.గౌరవం లేదు . కనీసం మనిషిని మనిషిగా చూసే పద్దతి, మానవత్వం లేదు. కానీ కుల వ్యవస్థ ఉంది. తదనుగుణంగా అంటరానితనం ఉంది. దీని కారణంగా సమాజంలోని మనుషులకు మనుషులకు మధ్యన వివక్షత ఉన్నది. అలాంటి పరిస్థితుల్లో మనిషిని మనిషిగా చూసే వ్యవస్థ కోసం , అంతరానితనం నిర్మూలన కోసం కృషిచేసిన వారిలో అగ్రగణ్యులు డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ గారు. అయితే డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ మరణానంతరం సమాజంలోని అణగారిన ప్రజల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం కృషి చేసింది మాత్రం రాం విలాస్ పాశ్వాన్. విద్యార్థి జీవితం నుండి తన చివరి శ్వాస వరకు కుల,మతాలకు,ప్రాంతాలకు అతీతంగా అణగారిన ప్రజల కోసం రాం విలాన్ పాశ్వాన్ పోరాడినాడనడంలో సందేహం లేదు. అట్టడుగు వర్గాలకు ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు దేశంలో పెద్ద దిక్కుగా వ్యవహరించిన దివంగత రాం విలాస్ పాశ్వాన్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కూడా విశేష కృషి చేశారు. చివరిగా ఆర్థికంగా బలహీన వర్గాల రిజర్వేషన్ల కోసం ఆయన మద్దతు పలికారు. ఇది జగమెరిగిన సత్యం. కానీ అందుకు తగిన కృతజ్ఞతలు వారికి తెలియచేయడంలో నాయకులు, తెలంగాణ పేరుతో సంస్థలను పెట్టి అధికారంలోకి వచ్చి పాలన చేస్తున్న పార్టీల అధినేతలు ఎక్కడ ఉన్నారో సమాజంలోని మేధావులు, సామాన్య ప్రజలు గమనించాలి. ఇది నిజం. వెనకబడిన వర్గాల కోసం, వెనుకబడిన ప్రాంతాల కోసం విద్యార్థి దశ నుంచే మద్దతివ్వడం, వారి అభివృద్ధికి కృషి చేయడం రాం విలాస్ పాశ్వాన్ గారికి వెన్నతో పెట్టిన విద్య. దళితుల ఆశాజ్యోతిగా పేరు పొందిన రామ్ విలాస్ పాశ్వాన్ యువ రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలిచారు. భారత రాజ్యాంగంలో డాక్టర్ బీ. ఆర్ అంబేద్కర్ పొందుపరిచిన ఆర్టికల్ 3 ప్రకారం చిన్న రాష్ట్రాల ఏర్పాటుతో పరిపాలన సౌలభ్యం సిద్ధించి అట్టడుగు వర్గాల దళితులకు సముచిత న్యాయం జరుగుతుందని గ్రహించి తెలంగాణ ఉద్యమానికి మొదటినుంచి మద్దతు ఇచ్చారు. 2003లో ఢిల్లీలోని రాంలీలా మైదానంలో జరిగిన తన లోక్ జనశక్తి పార్టీ ర్యాలీ ద్వారా జాతీయస్థాయిలో తెలంగాణ ఉద్యమాన్ని పరిచయం చేశారు. అట్టి ర్యాలీ, బహిరంగసభకు తెలంగాణ రాష్ట్రం నుండి ఉద్యమకారులు కార్ల ర్యాలీ తో తరలివెళ్లారు. తెలంగాణ రాష్ట్ర సమితి హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన సభలో పాల్గొనడం నుండి మొదలు ఢిల్లీలో అన్ని రాజకీయ పార్టీల మద్దతు కూడ గట్టడంతో పాటు పార్లమెంట్?లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను వివరించారు. 2004లో జరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ – టీఆర్ఎస్?ల ఎన్నికల పొత్తును కుదిరించడంలో (టీఆర్ఎస్ కు 42 స్థానాలు) పాశ్వాన్ చొరవ కీలకం. అందుకు కొన్ని సీట్లు లోక్ జనశక్తికి ఇచ్చి గెలిపించుకుంటామని టీఆర్ఎస్ అధినేతలు సాక్షాత్తూ మీడియా ముందే చెప్పిన విషయం బహిరంగ రహస్యం. కానీ లోక్ జనశక్తి నాయకులకు సీట్ల సర్దుబాటు విషయంలో టీఆర్ఎస్ నాయకులు పట్టనట్టు వ్యవహరించడంతో పాటు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా తెలంగాణ ఉద్యమ అధినేతల కృతజ్ఞత లోపంపట్ల రాం విలాస్ పాశ్వాన్ కొంతకాలం అసహనంతో ఉన్నారనే సంగతి బహిరంగ రహస్యమే. అందుకు ఉదాహరణలు చాలా ఉన్నాయి. ఏదేమైనా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలకంగా వ్యవహరించారు. అలాంటి గొప్ప నేతకు కనీసం నివాళ్లు కూడా అర్పించని పార్టీల నేతల తీరు తెన్నులు బాధాకరం. ఏ పార్టీతో పొత్తు పెట్టుకున్నా ఏ ప్రభుత్వంతో కలిసి పనిచేసినా అంతిమంగా అట్టడుగు వర్గాల జాతి ప్రయోజనాలకే పాశ్వాన్ తొలి ప్రాధాన్యతనిచ్చారు. అట్టడుగు స్థాయి నుండి నాయకులను బలోపేతం చేయడం ద్వారానే పార్టీ శక్తివంతంగా వుంటుందని, పార్టీ శక్తివంతంగా వుంటేనే నిమ్నవర్గాలకు అభివృద్ధి తో పాటు అధికారం దక్కుతుందని వారి ప్రగాఢ విశ్వాసం. అందుకే " సబ్ కా సాత్ – సబ్ కా వికాస్" అని అంటుండేవారు. ఈ నినాదాన్ని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ కూడా చెపుతున్నారు. 5 జూలై 1946న బీహార్?లోని షహర్బన్ని జిల్లా ఖగారియాలో సియాదేవి జమున్ పాశ్వాన్?లకు జన్మించిన రాం విలాస్ పాశ్వాన్ పాట్నా యూనివర్శిటీ నుండి ఎం ఏ, ఎల్ ఎల్ బి, డి.లిట్ పూర్తి చేసారు. డీఎస్పీ ఉద్యోగాన్ని వదులుకున్న పాశ్వాన్ ఉరకలేసే ఉత్సాహంతో యువకుడిగా ఉన్నప్పుడే



సంయుక్త సోషలిస్ట్ పార్టీ ద్వారా రాజకీయ అరంగేట్రం చేసి 1969లో అలౌలి(ఖంగారియా) అసెంబ్లీ నియోజక వర్గం నుండి 23 ఏళ్ల వయస్సులో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు పాశ్వాన్. ఆ తరువాత ఎనిమిది సార్లు లోక్?సభ సభ్యునిగా, ఎనిమిది సార్లు లోక్‌సభకు, రెండుసార్లు రాజ్యసభ సభ్యునిగా ఎన్నికయ్యారు. ఆరుగురు ప్రధానుల హయాంలో ఎనిమిది సార్లు కేంద్ర మంత్రి. లోక్‌సభలో సభా నాయకునిగా పనిచేశారు. 1974లో కొత్తగా ఏర్పడిన లోక్?దళ్ పార్టీలో ప్రవేశించి ఆ పార్టీలో ప్రధాన కార్యదర్శి స్థాయికి ఎదిగారు. ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీని వ్యతిరేకించి 1975 లో అరెస్ట్యారు. 1977లో విడుదలైన తర్వాత జనతాపార్టీ నుండి మొదటిసారిగా హాజీపూర్ నియోజ కవర్గం ఎంపీగా 1977లో రామ్ విలాస్ పాశ్వాన్ 89.3% ఓట్ల తేడాతో గెలిచా డు. భారతదేశ సాధారణ లోక్‌సభ ఎన్నికల్లో ఇది ఆల్ టైమ్ రికార్డ్. ఇక 2009 లో జరిగి న ఎన్నికల్లో మినహా ఇస్తే వరుసగా 1980, 1989 1996 మరియు 1998-99, 2004, 2014లలో ఎంపీగా ఎన్నికయ్యారు. 2010 నుంచి 2014 వరకు రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయలేదు. 2019లో రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికై కేంద్ర ఆహార, వినియోగదారుల, ప్రజా పంపిణీ మంత్రిగా పనిచేశారు. వి.పి.సింగ్ నుండి మొదలుకుని నరేంద్రమోడీ వరకు ఆరుగురు ప్రధానమంత్రుల క్యాబినెట్లో మంత్రిగా పనిచేసిన ఘనత రాం విలాస్ పాశ్వాన్దే. అనారోగ్యంతో చికిత్స పొందుతూ 8-10-2020న చివరి శ్వాస విడిచారు (మంత్రి ఉన్నప్పుడే ). పాశ్వాన్ గారి మరణం పట్ల దేశంలోని అట్టడుగు వర్గాల ప్రజలు తమకొక పెద్ద దిక్కును కోల్పోయినట్టు ప్రకటించారు. వారి విశేష సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన పద్మభూషణ్ అవార్డుతో (25.01.2021న) గౌరవించింది.జనతా పార్టీలో కొనసాగుతూనే ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల హక్కుల కోసం దళితసేనను ఏర్పచి దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో విస్తరింపచేసి దళితుల్లో ఆత్మ విశ్వాసం నింపడమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో దళిత ముస్లిం మహా సభను విజయవంతంగా నిర్వహించారు. 2000లో స్వంతంగా లోక్ జనశక్తి పార్టీ (ఎల్జేపీ)ని స్థాపించారు. వీపీ సింగ్ మంత్రివర్గంలో సంక్షేమ, కార్మిక శాఖామంత్రిగా ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్?లో ఎస్సీ,ఎస్టీలపై జరిగిన ఘటనలపై స్పందించి ఆయా ప్రాంతాలను సందర్శించారు. హైదరాబాద్?లోని ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల నాయకులు చేపట్టిన ధర్నాలో పాల్గొని వారిలో ఉత్తేజాన్ని నింపారు. దేశంలోని అనేక ప్రాంతాల నుండి ఢిల్లీకి వచ్చే దళిత నాయకులకు ధైర్యం కల్పించి మద్దతుగా నిలిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కారంచేడు, చుండూరు ఘటనలతో చలించిన రామ్ విలాస్ పాశ్వాన్ అప్పటికే రాజ్యాంగంలో పొందుపరచిన పౌర హక్కుల రక్షణ చట్టం ఒక్కటే ఎస్సీ, ఎస్టీ లకు సరిపోదని, పౌర హక్కుల రక్షణ చట్టం సరిగ్గా ఉపయోగపడడం లేదని గ్రహించి అటువంటి ఘటనలకు అడ్డుకట్టవేసేందుకు ఇక దేశంలో ఎస్సీ, ఎస్టీల కోసం ప్రత్యేక చట్టం తేవాలనే ఉద్దేశ్యంతో ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం ను తీసుకురావడంలో కృతకృత్యులయ్యారు. ఎస్సీ, ఎస్టీ చట్టం విషయంలో సుప్రీం కోర్టు 2018లో ఇచ్చిన తీర్పులపై లోక్ జనశక్తి పార్టీ (ఎల్జేపీ )తరవున కోర్టులో రివ్యూ పిటిషన్ ను వేయించడంవే కాకుండా దేశంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ ఎంపీల బృందంతో ప్రధానిని కలిసి ఆ చట్టాన్ని పకడ్బందీగా అమలయ్యేలా 2018లో పార్లమెంట్ ద్వారా సవరింప చేశారు. ఇక దేశంలో వెనుకబడిన కులాల అభివృద్ధి సంక్షేమం కోసం బీపీ మండల్ కమీషన్ అమలు కోసం విశేష కృషిచేసి బీసీలకు అండగా నిలిచారు. కె ఆర్ నారాయణ, అబ్దుల్ కలాం వంటి వారు రాష్ట్రపతి కావడంలో పాశ్వాన్ పాత్ర ఎనలేనిది. భారత పార్లమెంట్‌లో బాబా సాహెబ్ బీ.ఆర్.అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయించడంలో డాక్టర్ అంబేద్కర్‌కు భారతరత్న అవార్డును దక్కించడంలో కీలకపాత్ర ను పోషించారు. వికలాంగులకు రిజర్వేషన్లు, మండల్ కమీషన్ విషయంలో ప్రధాన పాత్ర వహించారు. కార్మిక మంత్రిగా కార్మికులు అందరికీ సమానపని సమానవేతనం అమలు జరిగేలా ప్రత్యేక చట్టాలు తెచ్చారు. రైల్వే శాఖా మంత్రిగా పనిచేసినపుడు సుమారు 50వేల మంది హమాలీల సర్వీసులను రెగ్యులర్ చేశారు. టెలికామ్ శాఖా మంత్రిగా ఉన్నపుడు అన్ని జిల్లాలలో టెలికాం అడ్వైజరీ కమీటీ సభ్యులుగా అనేక మంది నాలంటి బలహీన వర్గాల నాయకులకు అవకాశం ఇచ్చారు. అప్పుడే నాకు రాష్ట్ర స్థాయి టెలికం సలహా కమిటీ సభ్యుడిగా అవకాశం రావడం జరిగింది. ఆ కమిటీలో 4 సార్లు ఎంపీగా పనిచేసిన వారితో పాటు అనేక మంది హేమా హేమీలున్నారు. అందులో అతి చిన్న వయస్సు నాదే. టెలికం శాఖలో మొబైల్ ఫోన్‌లు అందుబాటులోకి తేవడం, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘానికి ట్రేడ్ యూనియన్ గుర్తింపునిచ్చారు. నాలుగవ తరగతి ఉద్యోగులకు టెలిఫోన్ సౌకర్యం కల్పించి,వారి సేవలను పూర్తిగా వినియోగించుకోనేలా చేశారు. అదే విధంగా ఇతర శాఖల్లోమంత్రిగా పనిచేసినప్పుడు ఇటువంటి అవకాశాలను అన్ని వర్గాలకు ఇచ్చారు. బొగ్గుగనుల శాఖామంత్రిగా ఉన్నపుడు గ్యాంగ్ మెన్లకు సైతం 5లక్షలు మెడికల్ ఫెసిలిటీ ఇప్పించారు. 2004 లో ఏర్పడిన యూపీఏ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండి కేంద్రమంత్రిగా ఎరువులు రసాయనాలు, ఉక్కుశాఖామంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. రైతు సంక్షేమం, వ్యవసాయం,నిరుద్యోగ సమస్యను దృష్టిలో పెట్టుకుని తెలంగాణలో మూతపడిన రామగుండం ఎరువుల కర్మాగారాన్ని ఆనాటి కేంద్ర ఎరువుల సలహా మండలి సభ్యుడిగా నేను ( ఇనుగాల భీమారావు ) చేసిన విజ్ఞప్తి మేరకు ప్రైవేట్ పరంగా కాకుండా ప్రభుత్వ ఆధీనంలోనే పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. ప్రస్తుతం రామగుండం ఎరువుల కర్మాగారం పనులు మొదలైయ్యాయి. భారత ఆహార సంస్థ (ఎఫ్సీఐ) రిటైర్డ్ ఉద్యోగులకు రిటైర్మెంట్ తర్వాత వారికి ఆరోగ్య పథకం అందించడంలో ఉన్న పరిమితిని పెంచారు. ఉపాధి దొరకక వలస వెళుతున్న కార్మికులకు రేషన్ సమస్య రాకుండా ఉండేందుకు 'వన్ నేషన్ – వన్ రేషన్ 'ను ప్రవేశపెట్టి అమలు శ్రీకారం చుట్టారు. ఇక ప్రపంచాన్ని వణికిస్తున్న కొవిడ్ వల్ల దేశంలో పేదలకు ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నా యోజన పథకం ద్వారా ఉచిత రేషన్ అందించారు. పేద అణగారిన వర్గాల నాయకుడిగా, మాయావతి రాకముందే మరియు ఆమె గురువు కాన్షీరామ్ ప్రవేశానికి ముందు కూడా పాశ్వాన్ భారతదేశ రాజకీయ రంగంలో ఒక స్టార్. తనను తాను 'దళిత నాయకుడిగా' గుర్తించడానికి అంగీకరించినా భారతదేశ అణగారిన ప్రజల నాయకుడుగా గుర్తించాల్సిన అవసరం ఉంది.రాం విలాస్ పాశ్వాన్ అధికార రాజకీయాలను మరియు సామాజిక న్యాయ సాధనను సమన్వయం చేయడానికి ప్రయత్నించారు.భారతదేశానికి రాం విలాస్ పాశ్వాన్ ఒక మణిహారం. భారత రత్నం. కేంద్ర ప్రభుత్వ భారత రత్న అవార్డుకు అక్షరాలా అర్హుడు పాశ్వాన్. అట్టి భారత రత్న అవార్డుతో గౌరవించాల్సిన అవసరం ఉన్నది. రాం విలాస్ పాశ్వాన్ గారి మరణం తర్వాత లోక్ జనశక్తి పార్టీ లోని 6 గురు లోక్ సభ సభ్యుల్లో మెజారిటీగా 5 గురు సభ్యులున్న గ్రూప్ కు ప్రాధాన్యతగా కేంద్రంలో మంత్రి పదవి దక్కింది. అట్టి గ్రూప్ కు రాంవిలాస్ పాశ్వాన్ గారి సోదరుడు, కేంద్ర మంత్రి పశుపతి కుమార్ పారస్ గారు నేతృత్వం వహిస్తున్నారు. వారు రాష్ట్రీయ లోక్ జనశక్తి పార్టీ జాతీయ అధ్యక్షుడిగా, దళిత సేన జాతీయ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. దేశంలో భారత రత్న డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ గారి తర్వాత అన్నివర్గాలకు సేవలందించడంలో తన జీవిత పర్యంతం వరకు రాం విలాస్ పాశ్వాన్ గారు విశేష కృషిచేశారనడంలో అతిశయోక్తి లేదు. పద్మభూషణ్ దివంగత రాం విలాస్ పాశ్వాన్ గారు దేశానికి , సమాజానికి చేసిన సేవలను భావి భారత పౌరులకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. సమ సమాజ నిర్మాణం కోరుకునే నాయకులదే.దేశంలో దళితులు/బహుజనులు అనేక గ్రూపులుగా విడిపోయి ఉన్నారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనే నినాదంతో నేటి యువత అందరితో ఉంటూ దేశంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ?లను ఏకం చేసి వారికి అండగా ఉండాలనే రామ్ విలాస్ పాశ్వాన్ గారి ఆశయాల సాధన కోసం ఎన్ని అవాంతరాలనైనా ఎదుర్కొని, ఉన్న అంతరాలను తొలగించుకొని ముందుకు సాగితేనే... రాం విలాస్ పాశ్వాన్ గారికి నిజమైన నివాళి. సమ సమాజ నిర్మాణానికి రాజకీయాల్లోకి రావాలనుకునే యువతకు, దేశానికి ఒక దిక్సూచి పద్మభూషణ్ రాం విలాస్ పాశ్వాన్ గారు.



**ఇనుగాల భీమారావు, అడ్వకేట్,**
**రాష్ట్రీయ లోక్ జనశక్తి పార్టీ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు**

## యాదాద్రి గోపురానికి అందని బంగారం

నల్గొండ, జూలై 4,:బంగారు ఆభరణాలు, సిరిసంపదలను మనం కోరుకుంటాం.. వాటి కోసం ఎన్నో కష్టాలు పడుతుంటాం.. అలాంటి సిరి సంపదలు ఇవ్వాలని ఆ దేవుడిని కోరుకుంటాం.. కష్టాల నుంచి బయట పడేయాలంటూ దేవుడిని ప్రార్థిస్తాం. ఇప్పుడు దేవుడికే ఆలాంటి కష్టాలు వస్తే.. భక్తులకు కొంగుబంగారంగా విరాజిల్లుతున్న యాదాద్రి లక్ష్మీనరసింహస్వామికి బంగారు కష్టాలు తప్పడం లేదు. యాదగిరి సుడి బంగారు కష్టాలు తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే. ముఖ్యమంత్రి కేసీఆర్ నరసింహస్వామి దేవాలయాన్ని చరిత్రలో నిలిచి పోయేలా పునర్నిర్మాణం చేపట్టారు. మహా కుంభ సంప్రోక్షణ నేపథ్యంలో గతేడాది అక్టోబర్‌లో సీఎం కేసీఆర్ లక్ష్మీ నరసింహస్వామి దివ్య విమాన గోపురాన్ని125 కిలోల స్వచ్ఛమైన బంగారంతో తాపడం చేయనున్నట్లు ప్రకటించారు. అందుకు భక్తులందరిని భాగస్వామ్యం చేయాలనుకున్నారు. బంగారు తాపడానికి సీఎం కేసీఆర్‌తో పాటు 22 కిలోల బంగారం ఇచ్చే మరికొందరి దాతల వివరాలు ప్రకటించారు. యాదగిరి గుట్ట లక్ష్మీ నరసింహస్వామి వారి దివ్య విమాన గోపురాన్ని బంగారు తాపడం కోసం మొదటగా తన కుటుంబం నుంచి కిలో 16 తులాల బంగారం విరాళంగా ప్రకటించారు. కుటుంబంతో కలిసి వచ్చిన సీఎం కేసీఆర్ కిలో 16 తులాల బంగారాన్ని స్వామివారికి విరాళంగా అందజేశారు.ప్రధాన ఆలయ గోపురానికి స్వర్ణ తాపడానికి ఆశించిన స్థాయిలో దాతల నుంచి స్పందన రాలేదు. ఇప్పటికీ దాతల నుంచి కేవలం 8 కిలోల 257 గ్రాముల బంగారం, రూ. 23 కోట్ల మాత్రమే సమకూరింది. తాపడం కోసం రూ. 65 కోట్లు ఖర్చవుతుంది. అయితే ఇప్పటివరకు సుమారు 29 కోట్ల రూపాయలు సమకూరింది. మొత్తం సమకూరాక రిజర్వు బ్యాంకు నుంచి స్వచ్ఛమైన బంగారం కొనుగోలు చేసి స్వామి వారి గర్భగుడి దివ్య విమానానికి బంగారు తాపడం చేయనున్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఇప్పటికే అధికార పార్టీ నేతలు కొందరు స్వర్ణ తాపడానికి విరాళాలను ఇచ్చారు. మరికొందరు కూడా ఇస్తామని కూడా ప్రకటించారు. కానీ ఆలయ ఉద్ఘాటన జరిగి ఏడాది అవుతున్న దాతలు మాత్రం ముందుకు రావడం లేదు.

## కిషన్ తో కలసి పని చేస్తా..

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ గా ఈటల రాజేందర్ నియమితులయ్యారు. దీనిపై ఆయన స్పందిస్తూ, రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, తెలంగాణ అంతరంగం, సమస్యలు తెలిసిన వాడిని కేసీఆర్ బలం, బలహీనతలు తెలిసిన వాడిని అని ఈటల స్పష్టం చేశారు. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కిషన్ రెడ్డితో కలిసి పనిచేస్తానని చెప్పారు. కిషన్ రెడ్డి ఎంతో అనుభవం ఉన్న వ్యక్తి అని ప్రశంసించారు. ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు బీజేపీ చీఫ్ గా వ్యవహరించారని గుర్తు చేశారు.కాగా, కేసీఆర్ ను ఓడించడం ఒక్క బీజేపీతోనే సాధ్యమని ఈటల ఉద్ఘాటించారు. కేసీఆర్ అహంకారాన్ని మట్టికరిపించేది బీజేపీయేనని తెలిపారు. బండి సంజయ్ నాయకత్వంలో నాలుగు ఎన్నికల్లో గెలిచామని ఈటల వెల్లడించారు. తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ మధ్యే ప్రధాన పోరు అనే స్థాయికి తీసుకువచ్చామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఏ ఎన్నికలోనూ గెలవలేదని వెల్లడించారు.

## 2 రోజులు.. 4 రాష్ట్రాలు..

(మొదటి పేజీ తరువాయి)

**వరంగల్‌తో పాటు..**గోరఖ్‌పూర్ పర్యటన అనంతరం ప్రధానమంత్రి తన సొంత నియోజకవర్గం వారణాసికి వెళతారు. అక్కడ పలు కీలక ప్రాజెక్టులు, అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జంక్షన్‌ను జాతికి అంకితం చేస్తారు. అలాగే (వారణాసి – జౌన్‌పూర్) నాలుగు లేన్ల కారిడార్‌ను కూడా జాతికి అంకితం చేస్తారు. అలాగే మణికర్ణిక ఘాట్, హరిశ్చంద్ర ఘాట్ పునరుద్ధరణ పనులకు కూడా శంకుస్థాపన చేస్తారు. ఇక 8వ తేదీన ప్రధాన మంత్రి వారణాసి నుంచి తెలంగాణలోని వరంగల్‌కు రానుననారు. ఇక్కడ, నాగ్‌పూర్-విజయవాడ కారిడార్‌లోని కీలక విభాగాలతో సహా వివిధ ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేస్తారు. ప్రధానమంత్రి ఎన్‌హెచ్-563లో కరీంనగర్ – వరంగల్ సెక్షన్ నాలుగు లేనింగ్‌కు శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత, వరంగల్‌లో జరిగే బహిరంగ సభకు హాజరవుతారు.

**బికనీర్‌లో..**వరంగల్ పర్యటన అనంతరం ప్రధాని మోడీ బికనీర్‌కు వెళతారు. అక్కడ బహుళ ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. అమృత్‌సర్ జామ్‌నగర్ ఎక్స్‌ప్రెస్ వేలోని వివిధ విభాగాలను, గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్-2 కోసం ఇంటర్-స్టేట్ ట్రాన్స్‌మిషన్ లైన్‌ను ప్రధాని ప్రారంభిస్తారు.

## బండి భావోద్వేగం..

(మొదటి పేజీ తరువాయి)

తన పదవీకాలంలో విచారించదగ్గ ఘటనలేవీ లేకపోవడం సంతోషదాయకమని, అందరూ కూడా మర్చిపోలేని మధురానుభూతులు అందించారని పేర్కొన్నారు. అరెస్టుల సమయంలో, దాడులకు గురైన సమయంలో, ఉల్లాసంగా ఉన్నప్పుడు కూడా వెన్నంటి నిలిచారని ధన్యవాదాలు తెలిపారు. కేసీఆర్ పాలనకు వ్యతిరేకంగా తన పోరాటంలో కార్యకర్తల పాత్ర ఎనలేనిదని, వారికి హేట్సాఫ్ చెబుతున్నానని వెల్లడించారు.అరెస్ట్ లకు, దాడులకు భయపడకుండా, నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. వాన లేదు, ఎండా లేదు. కార్యకర్తలు అన్ని వేళలా తనకు తోడుగా ఉన్నారని బండి సంజయ్ ప్రశంసలు కురిపించారు. తన పదవీకాలంలో పొరబాటున ఎవరినైనా బాధించి ఉంటే, తనను క్షమించాలని, వారి ఆశీస్సులు అందించాలని కోరారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా పనిచేసిన సమయంలో మద్దతు ఇచ్చి, ప్రేమాభిమానాలు ప్రదర్శించిన కార్యకర్తలకు, ప్రోత్సహించిన బీజేపీ కేంద్ర నాయకత్వానికి, తెలంగాణ బీజేపీ నేతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని వివరించారు. ప్రజాసంగ్రామ యాత్రలో మనస్ఫూర్తిగా స్వాగతించిన తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని పేర్కొన్నారు. ముఖ్యంగా, తాను ఈ స్థాయిలో ఉండడానికి కారణమైన కరీంనగర్ ఓటర్లకు, కార్యకర్తలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని బండి సంజయ్ వివరించారు."నేను ఎప్పటికీ కార్యకర్తల్లో ఒకడినే, ఇకపైనా కార్యకర్తగానే ఉంటా. తెలంగాణ కొత్త బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి నాయకత్వంలో పార్టీ అభ్యున్నతి కోసం నవ్యోత్సాహంతో కృషి చేస్తాను" అని తెలిపారు.. తనలాంటి సాధారణ కార్యకర్తకు పెద్ద అవకాశం ఇచ్చారంటూ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, పార్టీ అగ్రనేతలు బీఎల్ సంతోష్, శివప్రకాశ్, సునీల్ బన్సల్, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అర్వింద్ మీనన్, తెలంగాణ బీజేపీ వ్యవహారాల ఇన్చార్జి తరుణ్ చుగ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.



# కళ్యాణ్ రామ్ "డెవిల్" గ్లింప్స్ కి డేట్ ఫిక్స్.!



నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా ఇప్పుడు పలు భిన్నమైన సబ్జెక్టులు చేస్తున్న సంగతి తెలిసిందే. అలాగే ఈ చిత్రాల్లో లేటెస్ట్ గా తాను చేస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రమే "డెవిల్". దర్శకుడు నవీన్ మేడారం తెరకెక్కిస్తున్న ఈ చిత్రం ఓ పీరియాడిక్ స్పై థ్రిల్లర్ గా భారీ స్కేల్ లో అయితే వస్తుంది.మరి ఈ చిత్రం షూటింగ్ ఇపుడు శరవేగంగా కంప్లీట్ అవుతుండగా ఈ చిత్రంపై అయితే మేకర్స్ ఇప్పుడు ఇంట్రెస్టింగ్ అప్డేట్ ని అందించారు. ఈ చిత్రం ఫస్ట్ గ్లింప్స్ అయితే ఈ జూలై 5న రిలీజ్ చేస్తున్నట్టుగా ఇప్పుడు కన్ఫర్మ్ చేశారు. మరి ఈ భారీ సినిమా గ్లింప్స్ ఎలా ఉంటుందో చూడాలి. ఇక ఈ చిత్రంలో హీరోయిన్ గా సంయుక్త మీనన్ నటిస్తుండగా హర్ష వర్ధన్ రామేశ్వర్ సంగీతం అందిస్తున్నాడు. అలాగే అభిషేక్ పిక్చర్స్ వారు భారీ బడ్జెట్ తో నిర్మాణం వహిస్తున్నారు.

# స్పైన్ చిల్లింగ్ గా "మంగళవారం" టీజర్!




యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ పాయల్ రాజ్ పుత్ మెయిన్ లీడ్ లో ఆమెని టాలీవుడ్ కి పరిచయం చేసిన దర్శకుడు ఆర్ ఎక్స్ 100 ఫేమ్ అజయ్ భూపతి కాంబినేషన్ లో చేస్తున్న లేటెస్ట్ చిత్రమే "మంగళవారం". సౌత్ అన్ని భాషల్లో రిలీజ్ కి ప్లాన్ చేస్తున్న ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్స్ తోనే మంచి అటెన్షన్ ని తెచ్చుకుంది.ఇక ఈ టీజర్ అయితే డెఫినెట్ గా చాలా మంది ఊహించని రీతిలో ఉందని చెప్పాలి. మెయిన్ గా దర్శకుడు అజయ్ భూపతి చేసిన కట్స్ సర్వత్రా ఆసక్తిగా ఉండగా వాటికి తగ్గట్టుగా కాంతారా, విరూపాక్ష సంగీత దర్శకుడు తన బ్యాక్గ్రౌండ్ స్కోర్ తో ఈ టీజర్ ని మరింత థ్రిల్లింగ్ గా మార్చేశాడు.ఇక వీటితో పాటుగా టీజర్ లో కంటెంట్ కూడా సాలిడ్ గా కనిపిస్తుంది. పాయల్ పై అలాగే ఎవరో గుర్తు తెలియని వ్యక్తి పై చూపించిన పలు సన్నివేశాలు ఇంట్రెస్టింగ్ గా ఉన్నాయి. మొత్తంగా అయితే ఈ "మంగళవారం" చిత్రం సంథింగ్ స్పెషల్ గా ఉందని చెప్పాలి. ఇక ఈ చిత్రం రిలీజ్ అప్డేట్ అయితే రేపు రానుండగా ఈ చిత్రం తెలుగు, తమిళ్ సహా మళయాళ కన్నడ భాషల్లో రిలీజ్ కి రాబోతుంది.

# సూపర్ స్టార్ సినిమాలో బాలీవుడ్ స్టార్ డైరెక్టర్



తమిళ్ సూపర్ స్టార్ విజయ్ హీరోగా రూపొందుతున్న 'లియో' స్థాయి రోజు రోజుకు పెరుగుతూనే ఉంది. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాను దసరా కానుకగా పాన్ ఇండియా రేంజ్ లో భారీ ఎత్తున విడుదల చేసేందుకు గాను ఏర్పాట్లు చేస్తున్న విషయం తెల్సిందే.ఈ సినిమాలో ఇప్పటికే ప్రముఖ దర్శకులు గౌతమ్ వాసుదేవ్ మీనన్.. మిస్కిన్ లు నటిస్తున్న విషయం తెల్సిందే. తాజాగా ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ అనురాగ్ కశ్యప్ కూడా నటించబోతున్నట్లుగా సమాచారం అందుతోంది. సినిమాలోని అత్యంత కీలక పాత్రకు గాను ఆయన్ను దర్శకుడు లోకేష్ కనగరాజ్ సంప్రదించాడు.. ఆయన ఓకే చెప్పాడు అని తమిళ మీడియా వర్గాల్లో టాక్ వినిపిస్తుంది.ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ నటుడు సంజయ్ దత్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. ఆయన విలన్ అనే వార్తలు కూడా వస్తున్నాయి. ఆ విషయంపై అధికారికంగా క్లారిటీ రావాల్సి ఉంది.తమిళ నటుడు అర్జున్ కూడా ఈ సినిమాలో కనిపించబోతున్నాడు. ఇక సీనియర్ స్టార్ హీరోయిన్ త్రిష ఈ సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది.కమల్ హాసన్ తో విక్రమ్ సినిమాను రూపొందించిన దర్శకుడు లోకేష్ కనగరాజ్ పాన్ ఇండియా రేంజ్ లో భారీ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. అందుకే ఆయన తదుపరి సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. ఇంత మంది స్టార్ కాస్ట్ ఉండటంతో తమిళ్ తో పాటు పాన్ ఇండియా రేంజ్ లో అంచనాలు పెరుగుతూనే ఉన్నాయి. వెయ్యి కోట్ల సినిమా అంటూ విజయ్ అభిమానులు మాట్లాడుకుంటున్నారు. మరి ఆ స్థాయి లో లియో వసూళ్లు ఉంటాయా అనేది చూడాలి అంటే విడుదల వరకు వెయిట్ చేయాల్సిందే.

# గాండీవధారి అర్జున్ గా వరుణ్.. ప్రీ టీజర్ హింట్..!




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ చాలాకాలంగా హిట్ కోసం ఎదురుచూస్తున్నాడు. ఆయన చివరగా గని సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. కానీ ఆ సినిమా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. ఆ తరువాత ఎఫ్ 3 తో అభిమానులను పలకరించాడు. అది హిట్ అయినా మల్టీ స్టారర్ కావడంతో పూర్తిగా ఆ విజయాన్ని వరుణ్ ఖాతాలో వేయలేం. ఆ క్రెడిట్ మొత్తం డైరెక్టర్ కే వెళ్లిపోయింది. దీంతో ప్రస్తుతం వరుణ్ కు ఒక భారీ విజయం కావాలి అందుకే మెగా ప్రిన్స్ ప్రవీణ్ సత్తారును నమ్ముకున్నాడు.ప్రవీణ్ సత్తారు దర్శకత్వంలో వరుణ్ నటిస్తున్న సినిమా గాండీవధారి అర్జున. ఈ మూవీలో వరుణ్ సరసన సాక్షి వైద్య నటిస్తున్నారు. ఆమెకు తెలుగులో ఇది రెండో సినిమా. మొదటి సినిమా అఖిల్ ఏజెంట్ లో మెరిసింది. ఆ సినిమా ఫ్లాప్ కావడంతో ఈ బ్యూటీ కూడా ఈ సినిమాపైనే ఆశలు పెట్టుకుంది.ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్ పై ప్రముఖ నిర్మాత బి.వి.ఎస్. ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన పోస్టర్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.తాజాగా ఈ మూవీ నుంచి ఓ చిన్న వీడియో విడుదల చేశారు. దీంట్లో. హీరో ఇంట్రడక్షన్ ఇచ్చారు.వరుణ్ ఈ మూవీలో అర్జున్ వర్మగా కనిపించనున్నాడు. ఓ స్పై అధికారిగా కనిపించనున్నాడని ఈ వీడియో చూస్తుంటే తెలుస్తోంది. మొత్తం కథ చుట్టూ తిరుగగుతుంది. ఈ ఏజెన్సీ కిందే హీరో పని చేస్తూ ఉంటాడు అనే విషయం వీడియో ద్వారా తెలియజేశారు.త్వరలోనే ప్రీ టీజర్ విడుదల చేస్తామని చిత్ర బృందం చెబుతోంది. వీడియోలో హీరో క్యారెక్టర్ ని పరిచయం చేసిన విధానం ఆకట్టుకునేలా ఉంది.కాగా ఈ సినిమాకి మిక్కీ జె మేయర్ సంగీతాన్ని సమకూర్చుతున్నాడు. రిలీజ్ చేసిన వీడియోలో బ్యాగ్రౌండ్ మ్యూజిక్ కూడా ఆకట్టుకునేలా ఉంది.ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 25వ తేదీన విడుదల చేయనున్నారు. కాగా యాక్షన్ సినిమాలను తెరకెక్కించడంలో ప్రవీణ్ సత్తారు కంటూ ఒక మార్క్ ఉంది. అందువలన సహజంగానే ఈ సినిమాపై అందరిలోను ఆసక్తి ఉంది. ఈ సినిమాతో వరుణ్ తేజ్ హిట్ కొడతాడేమో చూడాలి. ప్రవీణ్ సత్తారు కూడా ఈ హిట్ చాలా అవసరం.

# గురూజీ ప్రీ ప్లాన్డ్ గా ఉన్నారే!



స్టార్ హీరోల డేట్లు దొరకడం అంటే అంత వీజీ కాదిప్పుడు. ఎన్ని వందల కోట్లు తెచ్చిన దర్శకుడైనా సరే క్యూలో ఉండాల్సిన పరిస్థితి కనిపిస్తుంది. ఓవైపు ఇతర భాషల దర్శకులు సైతం టాలీవుడ్ పై దృష్టి పెట్టడంతో స్థానిక దర్శకులకు ఇబ్బందిగా మారిన తరుణం చూడొచ్చు. టైర్ -2 హీరోలు సైతం సక్సెస్ అయిన దర్శకులకు డేట్లు ఇవ్వలేకపోతున్నారంటే? వాళ్ల బిజీ షెడ్యూల్ ఎలా ఉందో అర్ధమవుతుంది. అయితే ఈ బీజిని డైరెక్టర్లు ఓవర్ కమ్ చేయాలంటే? వాళ్ల దగ్గర పక్కా ప్రణాళిక ఉండాలని కొంత మంది డైరెక్టర్ల ప్లానింగ్ ని బట్టి తెలుస్తోంది.ఈ విషయంలో సందీప్ రెడ్డి వంగ..ప్రశాంత్ నీల్ లాంటి వారు చాలా ప్లాన్ గా ఉన్నట్లు చెప్పొచ్చు. 'కేజీఎఫ్'తో హిట్ కొట్టిన తర్వాత ప్రశాంత్ నీల్ ఏకంగా ఎన్టీఆర్..మహేష్..చరణ్ .. ప్రభాస్ అందర్నీ లైన్ లోకి తీసుకున్నారు. అందులోకి ముందుగా వచ్చింది ప్రభాస్. అతనితో 'సలార్' చేస్తుండగానే యంగ్ టైగర్ ఎన్టీఆర్ ని లాక్ చేసారు. ఈప్రాజెక్ట్ కనీసం రెండేళ్లు అయినా పట్టొచ్చు. ఈ సినిమా పట్టాలెక్కే లోపు నీల్ మరో హీరోని లాక్ చేసేస్తారు. అలాగే సందీప్ రెడ్డి 'కబీర్ సింగ్' తర్వాత టాలీవుడ్ 'తో పాటు..బాలీవుడ్ హీరోలకి టచ్ లో ఉన్నాడు.మహేష్ సినిమా అటు ఇటు అవ్వడంతో! రణబీర్ కపూర్ తో 'యానిమల్' ని సెట్స్ కి తీసుకె ళ్లిపోయారు. మహేష్ తో ఇప్పట్లో ఎలాగూ సాధ్యం కాదని వెనువెంటనే ప్రభాస్ తో 'స్పిరిట్' ని ప్రకటించారు. 'యానిమల్' తర్వాత సందీప్ 'స్పిరిట్' షూట్ లో బిజీ అవుతారు.ఇలా నీల్..సందీప్ ఇద్దరు పక్కా ప్రీ ప్లాన్డ్ గా ముందుకెళ్తున్నారు. సరిగ్గా గురూజీ త్రివిక్రమ్ ఇప్పుడు ఇదే స్ట్రాటజీని అనుసరిస్తున్నారు. అయితే త్రివిక్రమ్ కి ఈ విషయంలో బల్బు ఆలస్యంగా వెలిగినా వెంటనే అలెర్ట్ అయ్యారు.అందుకే ఐకాన్ స్టార్ తో సినిమా వెంటనే ప్రకటించారు. ప్రస్తుతం మహేష్ తో గురూజీ ఓ సినిమా చేస్తున్నారు. ఇది సెట్స్ లో ఉంది. ఇలా ఓ సినిమా సెట్స్ లో ఉండగా గూరూజీ మరో సినిమా ప్రకటించడం అన్నది ఇంతరకూ జరగలేదు.ఆ సినిమా రిలీజ్ అయిన తర్వాత కొన్ని నెలలు పాటు విశ్రాంతి తీసుకుని అప్పుడు కొత్త చిత్రాన్ని ప్రకటించడం...పట్టాలెక్కించడం జరిగేది. ఇప్పుడంత స్కోప్ లేకపోవడంతో గురూజీ కూడా పరుగులు పెట్టాల్సి వస్తోంది. ఇకపై త్రివిక్రమ్ ప్లానింగ్ ఇలాగే కొనసాగు తుందని చెప్పొచ్చు.

# ఇన్స్టాగ్రామ్ లోకి వచ్చేసిన పవర్ స్టార్.!



మన టాలీవుడ్ లో భారీ స్టార్డం ఉన్న స్టార్ హీరోస్ లో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కూడా ఒకరు. మరి ఇప్పుడు పవన్ అయితే తన చిత్రాలు అలాగే పాలిటిక్స్ లో ఇప్పుడు బిజీగా ఉండగా పవన్ సోషల్ మీడియాలో మాత్రం అంత యాక్టీవ్ గా ఉండరని తెలిసిందే. తాను మొదట ట్విట్టర్ ఎంట్రీ ఇచ్చి తర్వాత ఫేస్ బుక్ కి వచ్చారు. ఇక గత కొన్ని రోజులు నుంచి అయితే మరో మోస్ట్ ఫేమస్ సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఇన్స్టాగ్రామ్ లోకి అయితే వస్తున్నారని టాక్ రాగా ఇప్పుడు పవన్ అయితే ఇన్స్టాలో ఎంట్రీ ఇచ్చేసారు. మరి పవన్ ఇలా రావడంతోనే ఒక్క పోస్ట్ కూడా పెట్టకుండా లక్షలలో ఫాలోవర్స్ పవన్ హ్యాండిల్ కి నిమిషాల్లో వచ్చేసారు. ఇక పవన్ హ్యాండిల్ నుంచి అయితే సినిమాకి సంబంధించిన అప్డేట్స్ కూడా ఉండొచ్చని టాక్ ఉంది. మరి ఇది నిజమో కాదో వేచి చూడాలి. ప్రస్తుతం అయితే పవన్ నటిస్తున్న చిత్రం "బ్రో ది అవతార్" ఈ జూలై రిలీజ్ కి సిద్ధంగా ఉంది.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989